


## కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేసిన సీఎం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 20, నవంబర్ 2025 16 పేజీలు




# మారేడుమిల్లిలో.. మరో.. ఎన్‌కౌంటర్

**7మంది మావోయిస్టు హతం**

**మృతుల్లో ముగ్గురు మహిళలు**

**రంపచోడవరం చేరుకున్న హిడ్మా కుటుంబ సభ్యులు..?**

**మృతదేహాలను అప్పగించే అవకాశం**

**చర్ల,నవంబర్ 19, (ప్రభాతవార్త)**

అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మరో ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో 7గురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మంగళవారం ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ మావోయిస్టు అగ్రనేత హిడ్మా అతని భార్య రాజేతోపాటు మరో ఆరుగురు మృతిచెందిన సంఘటన మరువక ముందే మరోమారు మారేడుమిల్లి అటవీప్రాంతం కాల్పుల మోతతో దద్దరిల్లింది. భుదవారం జరిగిన ఎన్ కౌంటర్లో మెట్టూరి జోగారావు ఆలియాస్ టెక్ శంకర్ (శివ) మృతిచెందాడు. శ్రీకాకులం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం బాతుపల్లి గ్రామానికి చెందిన జోగారావు రెండు దశాబ్ధాలుగా మావోయిస్టు

2వ పేజీలో...



2వ పేజీలో...

# ఎస్ అండ్ పిసిలో.. నిలువు దోపిడీ!

**ఒక్కో పోస్టుకు లక్షల్లో వసూలు**

**సరైన సమయంలో వేతనాలు చెల్లించక ఇబ్బందులు పెడుతున్న కాంట్రాక్టర్**

**రాజకీయ పలుకుబడితో సింగరేణిలో పెత్తనం వాటాలు పంచుకుంటున్న అధికారులు**

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**

వేల కుటుంబాల్లో వెలుగులు నింపుతూ పరిసర ప్రాంత నిరుద్యోగు యువతకు ఆసరాగా నిలుస్తున్న సిరుల తల్లి సింగరేణి సంస్థలో అవినీతి రాజ్యమేలుతోంది ప్రస్తుతం సింగరేణి సంస్థలో ఏ చిన్న కొలువుకైన కాంట్రాక్ట్ పద్ధతిలో జాయిన్ కావాలంటే లక్షలు చెల్లించుకోక తప్పదు ఎందుకంటే సింగరేణి సంస్థలు అంత డిమాండ్ ఉంది మరి స్థానికంగా ఉద్యోగం చేసుకోవాలని అనుకునే వారి అవసరాన్ని ఆసరా చేసుకొని అధికారులందరూ వాటాలు వేసుకొని మరి పోస్టులను అమ్ముకుంటున్నారని ఆరోపణలు ప్రస్తుతం గుప్పుగా వినిపిస్తోంది దేవుడి పేరు చెప్పి గుడిలో



**మార్కెట్లలో సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలి ..**

**పత్తి, వరి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి..**

**జూలూరుపాడు మార్కెట్ ను మరింత అభివృద్ధి చేయాలి ..**

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

# మద్దతు ధర కల్పించడంలో.. ప్రభుత్వం విఫలం

2వ పేజీలో...

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 19**

రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. భారీ వర్షాల కారణంగా ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సాగు చేసిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డును బుధవారం ఆయన సందర్శించారు. మార్కెట్లో జరుగుతున్న పత్తి కొనుగోళ్ల

# భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం కోటిన్నర పైనే

**రూ.1,61,02,694 సమకూరినట్లు వెల్లడి**

**భారీగా సమకూరిన విదేశీ కరెన్సీ**

**వివరాలను వెల్లడించిన ఈవో దామోదర్‌రావు**



భద్రాచలం ప్రభాతవార్త :

2వ పేజీలో...

# మారేడుమిల్లిలో మరో ఎన్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)

ఉద్యమంలో పనిచేస్తు అంచెలంచెలుగా ఎదిగాడు. ప్రస్తుతం ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ( ఏవోవి) స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడిగా పనిచేస్తున్నాడు.మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావుకి గార్డు పనిచేసి ప్రస్తుత డివిజన్ కమిటి సభ్యురాలిగా జ్యోతి ఆలియాస్ సరిత( బూరుగులంక) సిజిలోని కిష్టారం ఏరియా. జేగురు కొండకు చెందిన సురేష్ ఆలియాస్ రమేష్ లోకేష్ వాసు అనిత షమ్మిలు ఉన్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.ఎన్ కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో భారీ పేలుడు పదార్థాలను మందుగుండి సామగ్రిని పోలీసు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 2ఏకే 47 రైఫిల్స్ ఏకే47 మ్యాగజైన్లు 5 ఏఎం 47 మ్యాగజైన్ల మందుగుండి సామాగ్రి 72రౌండ్లు ఎస్‌బీబీఎల్ తుపాకులు 5 ఎస్‌బీబీఎల్ రైఫిల్ మందుగుండి సామాగ్రి 34 రౌండ్లు 303 రైఫిల్ డిటోనేటర్ల ఇతర కిట్ బ్యాగ్ లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

### మృతదేహల తరలింపులో గోప్యత..

మారేడుమిల్లి అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ మృతిచెందిన మృతదేహల తరలింపులో పోలీసులు గోప్యత వహించినట్లు తెలిసింది.ఎన్ కౌంటర్ అనంతరం మృతదేహలను రంపచోడవరం ప్రభుత్వ వైద్యశాలకు తరలించే క్రమంలో మీడియా అటువైపుగా రాకుండా ముందస్తు పథకం ప్రకారమే ప్రెస్ మీట్ పెట్టి మీడియా దృష్టిని మళ్లించినట్లు సమాచారం. మృతదేహలను మీడియాకు చూపించేందుకు పోలీసులు నిరాకరించినట్లు తెలిసింది.

### మృతదేహలకు పోస్టుమార్టం..

మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా అతని భార్య మృతదేహంతో పాటు మరో ఆరుగురుకి పోస్టుమార్టం పూర్తి చేసారు.విజయవాడ నుండి వచ్చిన వైద్యులు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో అత్యంత భద్రత నడుమ తతంగం పూర్తిచేసారు.

### రంపచోడవరం చేరుకున్న హిడ్మా బంధువులు ఇతర కుటుంబ సభ్యులు..

మావోయిస్టు అగ్రనేత హిడ్మా కుటుంబ సభ్యులు రంపచోడవరంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు.ఎన్ కౌంటర్లో మృతిచెందిన కుటుంబ సభ్యులు ముందుగా పోలీసు ఉన్నతాధికారులులను సంప్రదించగా వారందరిని భారీ భద్రత నడుమ ప్రత్యేక వాహనంలో వైద్యశాలకు తరలించి అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనం ( కంటేనర్ ) ఉంచినట్లు తెలిసింది.వారిని కలిసేందుకు ప్రయత్నించినా భద్రతా బృందం అనుమతి ఇవ్వలేదు.వారిని కలిసేందుకు ఎందుకు అనుమతి ఇవ్వడంలేదని ప్రశ్నించిన మిడియాకు ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు లేవని సమాదానం చెప్పినట్లు తెలిసింది.పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహలను అప్పగించే అవకాశం ఉంది.కాగా మావోయిస్టు మోస్టు వాంటెడ్ నేత మడివి హిడ్మా బ్లెడ్ శాంపిల్ కలెక్ట్ చేసి హిడ్మా తల్లి బ్లెడ్ శాంపిల్ కలెక్ట్ చేసి నిర్ధారణ ( డిఎన్ ఏ) టెస్టు కోసం ల్యాబ్ పంపినట్లు ఊహగానాలు వినిపించాయి.




# ప్రత్యేక జైల్లో అగరబత్తి తయారీ యూనిట్ ప్రారంభం ప్రారంభించిన డీజీ ప్రిజన్స్,సీఎస్ సౌమ్య మిశ్రా

భద్రాచలం ప్రభాతవార్త

భద్రాచలంలోని ప్రత్యేక ఉపజైలులో నూతన అగరు బత్తి తయారీ యూనిట్‌ను తెలంగాణ జైళ్ల శాఖ శ్రీకారం చుట్టింది. ఈ మేరకు యూనిట్ ను ముఖ్య అతిథిగా హాజరైన డీజీ ప్రిజన్స్ మరియు సీఎస్ డాక్టర్ సౌమ్య మిశ్రా ప్రారంభించారు. భద్రాచలం పట్టణానికి చేరుకున్న ఆమె ముందుగా శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించారు. అనంతరం ప్రత్యేక జైలు వద్దకు చేరుకున్నారు. జైలు వద్దకు చేరుకున్న సౌమ్య భద్రాచలం జైలు సూపరిండెంట్ జిడుగు ఉపేందర్, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అదేవిధంగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ... పవిత్ర భద్రాచల దేవస్థానాల్లో ప్రతిరోజూ సమర్పించే పుష్పాలను సేకరించి, వాటిని బొగ్గు లేకుండా పర్యావరణహిత అగరుబత్తులుగా మార్చడం ఈ యూనిట్ ప్రత్యేకత అని, దేవాలయ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణతోపాటు ఖైదీలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించేందుకు ఈ నమూనా దోహదం చేస్తుందని జైళ్లు కేవలం నిర్బంధ కేంద్రాలుగా కాకుం డా, పరివర్తన, నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆశల కేంద్రాలు కావాలని ఉద్ఘాటిం చారు. దేవాలయాల్లో విస్తారంగా ఏర్పడే పుష్ప వ్యర్థాలను విలువైన ఉత్పత్తు లుగా మార్చే వేస్ట్ టు వెల్త్‌ కార్యక్రమం, ఖైదీలకు నైపుణ్యాలు నేర్పుతూ స్వీయ అభివృద్ధికి దారితీయగల మార్గం అని పేర్కొన్నారు. ఖైదీల సమా జంలో తిరిగి బాధ్యతాయుత సభ్యులుగా మారేందుకు అవసరమైన శిక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే జైళ్ల శాఖ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు.. భద్రాచలంలో ఈ పర్యావరణహిత యూనిట్ ను ఏర్పాటు చేసిన సిబ్బందిని అభినందిస్తూ, ఇలాంటి స్థిరమైన పరిశ్రమలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు.జిల్లా జైలు, కరీంనగర్లో ప్రారంభించిన పైలట్ యూనిట్ ఇప్పటికే విశేష ఫలితాలు సాధించిందని తెలియ జేశారు. ఆ యూనిట్ ద్వారా ఖైదీలలో క్రమశిక్షణ, పనిపై బాధ్యత, ప్రవర్త నలో సానుకూల మార్పులు స్పష్టంగా కనిపించాయని తెలిపారు. భద్రాచలం యూనిట్ కూడా ఇదే నమూనాను అనుసరిస్తూ, ఖైదీలకు శ్రద్ధతో కూడిన శిక్షణ, నిరంతర పని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుందని, రిఫార్మేషన్, రిహాబిలిటేషన్, రీసోషలైజేషన్ అనే మూడు ముఖ్యస్తంభాలను మరింత బలోపేతం చేయడమే ఈ యూనిట్ ఉద్దేశమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐజి ప్రిజన్స్ ఎన్. మురళీబాబు, డీఐజీ ప్రిజన్స్ వరంగల్ రేంజ్ ఎం. సంపత్, జిల్లా ఉప జైళ్ల అధికారి ఖమ్మం ఏ. శ్రీధర్, జైలు సిబ్బంది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# ఎస్ అండ్ పిసిలో నిలువు దోపిడి

(మొదటి పేజీ తరువాయి..)

లింగాన్ని మింగేసే ప్రబుద్ధులు ఇప్పుడు సింగరేణి సంస్థలో ఎక్కువయ్యారని చెప్పక తప్పదు కొంతమంది రాజకీయ పలుకుబడిన ఉపయోగించుకొని ఔట్సోర్సింగ్ ఉద్యోగాల్లో చేరితే మరి కొంత మంది ఏదో ఒక విధంగా పైరవీల చేస్తూ జాయిన్ అవుతున్నారు ఇక ఎలాంటి అండలేని నిరుపేద నిరుద్యోగులు మాత్రం చేసి మరి లక్షల రూపాయలు కట్టి జాయిన్ అవుతున్నారు ఇది సింగరేణి సంస్థ ఎస్ ఎన్ పి సి విభాగంలో జరుగుతున్న చోద్యం..

### వాటాలు పంచుకుంటున్న అధికారులు

సింగరేణి ఎస్ ఎన్ పి సి విభాగంలో పోస్టుల భర్తీ కోసం ఔట్సోర్సింగ్ నియామకాలను చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా అర్హత పరీక్షలు నిర్వహించి న్యాయబద్ధంగా నియామకాలు చేపట్టాలి. ఉదాహరణకు... 20 పోస్టుల వరకు ఉంటే అందులో పది పోస్టుల వరకు రాజకీయ పలుకుబడితో దోచుకుంటున్నారు. ఇక మిగిలిన 10 పోస్టులను లక్షల రూపాయల్లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని పలువురు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. ఎలాంటి పలుకుబడి లేనివారు చేసేదేమి లేక లక్ష రూపాయలు తెచ్చి కొలువులు సాధించుకుం టున్నారు వచ్చిన ఈ సొమ్మును ఉండు దస్తాయి అధికారుల నుండి కాంట్రాక్టర్ వరకు వాటాలు పంచుకొని సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది అయితే త్వరలో ఎస్ ఎన్ పి సి లో తొమ్మిది పోస్టుల వరకు వేకెన్సీ ఉందని నియామకాలను చేపట్టనున్నట్లు తెలిసింది ఇందులో రెండు పోస్టులను కాంట్రాక్టర్కు కేటాయించి మిగిలిన ఏడు పోస్టులను యాజమాన్యం తీసుకుందని ఇందులో లక్షల రూపాయలు వసూలు చేసుకుని వాటాలు పంచుకున్నట్లు తెలుస్తోంది.

### వేతనాలు చెల్లించక ఇబ్బందులు పెడుతున్న కాంట్రాక్టర్

లక్షలు పెట్టి విధుల్లో చేరిన కాంట్రాక్ట్ కార్మికులను ఇబ్బందులు గురి చేస్తున్నారు. వారిని నిలుదపిడి చేస్తున్నారు. సమయానికి జీతాలు అందించకుండా ఇబ్బందులు గురి చేయడంతో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీనిపై ఉన్నత అధికారులు స్పందించడం లేదు. ప్రతి నెల మొదటి వారంలోని వేతనాలు అందించాల్సి ఉండగా కాంట్రాక్టర్ మాత్రం రెండు మూడు నెలల వరకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈనెల 19 వ తేదీ వరకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సింగరేణి సంస్థ కాంట్రాక్టర్కు ఒక నెల ముందు అడ్వాన్స్ ని యాజమాన్యం అందిస్తుంది. ఐతే వీళ్ళు చేసే పనితో కాంట్రాక్టర్ పోషణగా మారుతోందని ఆరోపణలు వస్తున్నాయి.

### నియామకాల్లో అక్రమాలు...

సెక్యూరిటీ ఆఫీసర్ సెక్యూరిటీ విభాగం తరపున పద్ధతి ప్రకారం ట్రైనింగ్ నిర్వహించి న్యాయబద్ధంగా నోటిఫికేషన్లు ఇచ్చి కాంట్రాక్టర్ ద్వారానే తీసుకోవాలి. ఐతే కాంట్రాక్టర్లు మారిన ప్రతిసారి సీనియర్లను డ్యూటీలు మార్పించడం, తమకు నచ్చిన వారిని డ్యూటీ లోకి తీసుకోవడంతో ఎన్నో ఎళ్లుగా సంస్థను నమ్ముకుని కాంట్రాక్టు విధులు నిర్వహిస్తున్న వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. న్యాయబద్ధంగా చేస్తే తమకు ఏమి దొరకదని అనుకోని అధికారులు తమ ఇష్టా రాజ్యాంగ వ్యవహరిశున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ విషయంపై సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ని వివరణ కోరగా ఫోన్ లిఫ్ట్ చేయకుండా ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

తీరును రైతులు, కూలీలు, వ్యాపారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు రాష్ట్రంలో ఎక్కడా మద్దతు ధర లభించడం లేదని, రైతుల పక్షాన పోరాడి వారికి న్యాయం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గత రెండు రోజుల నుంచి పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లోని ఎనుమాముల మార్కెట్, కేసముద్రం, ఖమ్మం వంటి పలు వ్యవసాయ మార్కెట్లను సందర్శించి పంటల కొనుగోళ్ల తీరును పరిశీలించటంతో పాటు రైతుల పక్షాన నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. మార్కెట్లలో ఎక్కడా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పంటలకు లభించడం లేదని, కేసముద్రంలో 10 రోజులుగా మొక్కజొన్నను కొనడం కూడా నిలిపివేశారని అన్నారు. అంతేగాక మార్కెట్లలో పత్తి పంట నాణ్యత తక్కువ ఉందనే సాకు చూపి సీసిఐ కొనడం ఆపేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల పరిస్థితిని గమనించి రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన మార్కెట్ల వద్ద ధర్నాలు చేయడంతో ప్రభుత్వంలో చలనం వచ్చిందని అన్నారు. ఇందుకు స్పందించిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో మాట్లాడడంతో సీసీఐ ద్వారా కొనేందుకు ముందుకు వచ్చారని, ఇది బీఆర్ఎస్ పార్టీ విజయమని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని మార్కెట్లలో సీసిఐ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మార్కెట్లలో పత్తి క్వింటా మద్దతు ధర 8110 రూపాయలకు ఎక్కడా కొనడం లేదని, కేవలం 4 నుంచి 5 వేలు మాత్రమే రైతులకు ధర లభిస్తుందని అన్నారు. భారీ వర్షాల కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని దిగుబడులు గణనీయంగా తగ్గిన దృష్ట్యా ప్రభుత్వం సీసిఐ ద్వారా క్వింటా10 వేల రూపాయలకు కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జూలూరుపాడు మార్కెట్ కు చర్ల, భద్రాచలం, వెంకటాపురం, పాల్వంచ వంటి దూర ప్రాంతాల నుంచి ఖమ్మం మార్కెట్ కు పోటీగా ఇక్కడకు పత్తి వస్తుందని అన్నారు. ఆయా ప్రాంతాల్లో సీసిఐ కొనుగోళ్లు జరిపితే రైతులు వ్యయ ప్రయాసలకోర్చి వాహనాలతో పత్తిని ఇక్కడకి తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో జూలూరుపాడు సబ్ మార్కెట్ కు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడంతోపాటు నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఖమ్మం మార్కెట్ కు సమానంగా జూలూరుపాడు మార్కెట్ కు పంట వస్తుందని, ప్రభుత్వానికి రెవెన్యూ కూడా వస్తుందన్నారు. కానీ ఇక్కడ అధికారుల పర్యవేక్షణ లేదు, బయ్యర్లు ఇష్టారాజ్యంగా కొంటున్నారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, నాయకులు ఎదళ్ళపల్లి వీరభద్రం, సొసైటీ డైరెక్టర్లు లకావత్ హేమ్లా, రెడ్డిబోయిన రాము, మద్దిశెట్టి ప్రకాష్ మందా పుల్లయ్య, బానోత్ హరిలాల్, పోతురాజు రామారావు, ఇల్లంగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం కోటిన్నర పైనే

భద్రాచలం ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం లో గల హుండిల ద్వారా వచ్చిన ఆదాయాన్ని బుధవారం దేవస్థానం ఆవరణంలో గల చిత్రకూట మండపంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్ రావు ఆధ్వర్యంలో లెక్కించారు. ఈసారి స్వామివారి ఆదాయం కోటిన్నర పైనే రాగా, విదేశీ కరెన్సీ సైతం అధికంగా సమకూరింది. ఈ మేరకు ఈవో దామోదరావు మాట్లాడుతూ... స్వామి వారి హుండీ ఆదాయం రూ.1,61,02,694 లు సమకూరిందని తెలిపారు.మిశ్రమ బంగారం 141 గ్రాములు,మిశ్రమ వెండి 850 గ్రాములు, అదేవిధంగా విదేశీ కరెన్సీ అయిన అమెరికా డాలర్స్ 347,సింగపూర్ డాలర్స్ 31,కెనడా డాలర్స్30, నేపాల్ రూపాయిలు 25,సౌత్ కొరియా వాన్స్ 11000,మలేసియా రింగ్గెట్స్ 2,సౌదీ అరేబియా రియాల్ 21,యూఏఈ ధీరామ్స్ 10, ఆస్ట్రేలియా డాలర్స్ 20,టర్కీ,లిరాస్ 10,ఇంగ్లాండ్ పౌండ్స్ 5,యూరోప్ యూరో 10,భూటాన్ నగలట్రం 50లు సమకూరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, ఎస్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# పొగ మంచులో ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 19 ప్రభాతవార్త:

శీతాకాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై విజిబిలిటీ బాగా తగ్గుతుంది. వాహనదారులు తమ భద్రతను దృష్టిలో ఉంచుకుని అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

వాహనదారులు తీసుకోవాల్సిన ముఖ్య జాగ్ర త్తలు:1. తెల్లవారుఝామున దట్టమైన పొగమంచు కురిసే సమయంలో ప్రయాణాలు చేయడం శ్రేయస్కరం కాదు.వాయిదా వేసుకోవడం మంచిది2. వాహనాలను నిదానంగా నడపండి.వేగంగా వెళ్లడం అత్యంత ప్రమాదకరం3. మీ వాహనం యొక్క ఫాగ్ లైట్లు,పార్కింగ్ లైట్లతో పాటు తక్కువబీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించండి.హైబీమ్ లైట్లు పొగమంచులో మరింత ప్రతిబింబించి, విజిబిలిటీని తగ్గిస్తాయి.4. కారులో హీటర్ ను ఆన్ చేసుకుని,ఎల్లప్పుడూ అద్దాలు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి5. ముందు వెళుతున్న వాహనానికి కనీస దూరాన్ని పాటిస్తూ,ఆ వాహన సిగ్నల్స్ ను గమనిస్తూ ఉండాలి ..6. పొగమంచు అధికంగా కురిసే సమయంలో ఓవర్ టేక్ చేయడం మంచిది కాదు..7. అత్యవసరంగా రోడ్డు ప్రక్కన ఆగాల్సి వస్తే,రోడ్డుకు దూరంగా ఆపి,హజార్డ్ లైట్లను వేసి ఉంచాలి.

# ఉపాధ్యాయ..ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*ఏన్కూరు,నవంబర్ 19,ప్రభాత వార్త*

:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ..ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని..పాత బకాయిపడి న ఐదు డిఏలను..పిఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని టీ ఎస్ యూ టీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు.. జిల్లా కార్యద ర్శులు బానోతు రాందాస్ లు డిమాండ్ చేశారు. యూటీ ఎఫ్ 12వ మండల మహాసభల ఎస్ టి ఎ ఫ్ ఐ..టీఎస్ ఈటిఎఫ్ పతాక జెండాను ఆవిష్కరణ చేశారు. పా రుపల్లి నాగేశ్వర రావు..బానోతు రాందాస్ మాట్లాడుతూ..2010 సంవత్సరం ఆగ స్టు 23



ముందు నియామకం పొందిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని..నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధా నాన్ని కొనసాగించాలని కోరారు.విద్యా కమిషన్ ద్వారా విద్యారంగంలో మార్పులు తీసుకురావాలని అన్నారు. డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని..గిరిజన సంక్షేమ శాఖలో పం డిట్స్..పిఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పిం చాలని అన్నారు. .అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మం డల అధ్యక్షులుగా బానోతు రామచంద్,ప్రధాన కార్యదర్శిగా మూడ్ పుల్లయ్య,ఉపా ధ్యక్షులుగా వి.శ్రీదేవి, జె.పుల్లయ్య, కోశాధికారిగా బి.నరసింహారావులను ఎన్నుకు న్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి శ్రీ కుమారి,రాఘవరావు,శంకర్ రావు,ఎం.నాగేశ్వరరావు,శ్యాం కుమార్,హతి రామ్,చంద్రప్రకాష్, విజేత,అనసూయ,నిర్మల,బి.నాగేశ్వర రావు,భావు సింగ్,భాస్కర్ రావు,రమేష్, సదానందం, రవి,కిరణ్ తదితరులు పాల్గొ న్నారు.

# వైభవంగా మహా శివ పడిపూజ

*వైరా టౌన్ నవంబర్ 19 (ప్రభాతవార్త)*

వైరా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో పాత శివాలయంలో మంగళవారం రాత్రి శివ మహా పడిపూజను బ్రహ్మశ్రీ కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం 12 మెట్ల పూజ నిర్వహించి భజనలుచేశారు 12 మెట్లపై 12 కర్పూరాలు పెట్టి పడి కాల్చారు పడి పూజ లో పాల్గొన్న భక్తులు శివనామస్మరణ జపించారు. ఉదయం కార్తీక మాసం 28 రోజున శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పడిపూజ అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# ఎలక్ట్రానిక్ కాటాల ద్వారా మోసాలకు పాల్పడుతున్న ఆరుగురిపై కేసు నమోదు

## - ఎలక్ట్రానిక్ కాటాలు, వాహనాలు స్వాధీనం

*తల్లాడ, నవంబర్ 19, ప్రభాతవార్త*

రైతు పండించిన పత్తి పంటను తూకంలో మోసానికి పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి కాటాలు ఉపయోగించే వాహనాలను స్వాధీనం చేసుకుని తల్లాడ ఎస్సై ఎన్. వెంకట కృష్ణ కేసు నమోదు చేశారు. సిసిఐ ద్వారా తల్లాడలో పత్తి కొనుగోలు చేస్తుండగా ఇదే అదునుగా భావించిన దళారులు రైతుల నుండి ఎలక్ట్రానిక్ కాటాల ద్వారా పత్తి కొనుగోలు చేసి, రిమోట్ ద్వారా పత్తి కాటాలో తక్కువ చూపించి మోసం చేస్తున్న సంఘటనలు మర్చిపోక ముందే తల్లాడ చుట్టు పక్కల గ్రామాల్లో దళారులు టాటా ఏస్ వాహనాల్లో ఎలక్ట్రానిక్ కాటాలను తీసుకువెళ్ళి రేటు మాట్లాడుకుని కాటా వేసే సమయంలో జేబుల్లో చెక్కుల క్రింద రిమోట్ ద్వారా క్వింటాకు 15 నుంచి 20 వరకు మోసానికి పాల్పడుతున్నారని ఎస్సై తెలిపారు. ప్రతి సంవత్సరం రైతులను



దగా చేస్తున్న దళారులను వివిధ గ్రామాల్లో రైతులు చెట్టుకు కట్టేసి సంఘటనలను మర్చిపోయి ఎంచెక్కా రైతులు పండించిన పత్తిని మోసాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడంతో నిఘా పెట్టిన ఎస్సై వెంకట కృష్ణ పెట్రోలింగ్ చేస్తుండగా దొంగలు దొరికారని తెలిపారు. దొంగల నుండి ఆరు ఎలక్ట్రానిక్ కాటాలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

60 మంది పత్తి వ్యాపారులపై బైండోవర్ కేసులు...

తల్లాడ మండలం పత్తి వ్యాపారానికి కేంద్ర బిందువుగా మారగా దళారులు, బ్రోకర్లు కూడా




ఇదే అదునుగా భావించి, రైతులను మోసం చేస్తున్న సంఘటనలు 60 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇటీవల ఇంటిలిజెన్స్, స్పెషల్ బ్రాంచి అధికారులు కూడా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు తెలిసింది. ఈ ఏడాది వేల రూపాయలు పెట్టుబడులు పెట్టగా అధిక వర్షాలకు పంట దిగుబడి తగ్గి, అప్పుల పాలైన రైతులకు పండిన ఆ కొద్దిపాటి పంట తూకాల్లో దగా చేయడం, కొందరు లైసెన్సులు లేకుండానే వ్యాపారం చేసి, రైతులను నిలువున ముంచుతున్నారని, ఇప్పటికైనా దళారీ వ్యవస్థ మార్కెట్ అధికారుల నుండి లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# జాతీయ స్థాయిలో పినపాక విద్యార్థి అత్యుత్తమ పురస్కారానికి ఎంపిక

## త్వరలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న ఆసిఫ్

*తల్లాడ, నవంబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పినపాక జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థి షేక్ ఆసిఫ్ టాటా బిల్డ్ నేషన్ అవార్డుకు ఎంపికకాగా, త్వరలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నాడు. పినపాకకు చెందిన షేక్ ఆసిఫ్ గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి



చదువుకుంటూ టాటా కంపెనీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా ఆసిఫ్ అత్యంత ప్రతిభ ప్రదర్శించి, జాతీయ స్థాయిలో విజేతగా నిలిచినట్లు నిర్వాహకుల నుండి పాఠశాలకు సమాచారం రాగా, బుధవారం పాఠశాల ఉపాధ్యాయుల ఆనందానికి అవధుల్లేకుండా పోవడంతో పాటు ప్రతిష్ఠాత్మక అవార్డుకు తమ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడంతో ముందుగా ప్రశంసా పత్రాన్ని హెచ్ఎం కె. నరసింహారావు, ఉపాధ్యాయులు శీలం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆసిఫ్‌ను అభినందించారు.

# ఘనంగా ఇందిర జయంతి వేడుకలు

తల్లాడ, నవంబర్ 19, ప్రభాతవార్త

తల్లాడ పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్లో ఇందిరాగాంధి జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరాగాంధి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, కోసూరి వెంకటేశ్వర్లు, కేతేపల్లి భాస్కరరావు, కటికి కిరణ్‌కుమార్, లక్ష్మీ కోటయ్య, షేక్ జమాల్, ఎస్‌కె. మహబూబ్ వలి పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## సీపీఐ సీనియర్ నాయకుడు భూషయ్య మృతి

*ఏన్కూరు,అక్టోబర్ 19, ప్రభాతవార్త :*



ఏన్కూరు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు కామ్రే డ్ మేడా భూషయ్య బుధవారం మృతి చెందారు.ఆయన గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ ఖమ్మం ప్రేవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.కమ్యూనిస్ట్ పార్టీ కి నిబద్ధత కల్గిన నాయకుడిగా ఉంటూ తన తు ది శ్వాస విడిచే వరకు మండల సీనియర్ నాయకుడిగా సలహాలు..సూచనలు..ఇ స్తూ.. పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాల్లో ఆయన పాల్గొని యువతకు స్ఫూర్తినిచ్చారు. గ్రామాల్లో సీపీఐ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.గ్రా మ..మండల..జిల్లా రైతు సంఘం నాయకుడిగా తన పాత్ర నిర్వహించారు.మేడా భూషయ్య మృతికి సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరావు..రాష్ట కార్య దర్శి కూనంనేని సాంబశివరావు.. రాష్ట కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు..జిల్లా కార్యదర్శి దండి సురేష్ సంతాపం ప్రకటించారు.(గురువారం)నేడు10: 00 గంటలకు మేడా భూషయ్య అంతక్రియలు ఏనుకూరులో జరుగుతాయని..ఆ కార్యక్రమంలో రాష్ట,జిల్లా నాయకులు పాల్గొంటున్నారని మండల కార్యదర్శి జాగర్ల మూడి రంజిత్ కుమార్ తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

*పెనుబల్లి, నవంబర్ 19, ప్రభాతవా*

మ్తండల పరిధిలోని సూరయ్య బంజర్ గ్రామానికి చెందిన ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామానికి చెందిన కోలా నాగమణి (30) బుధవారం తన నివాస గృహంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి ఇద్దరు పిల్లలు, భర్త అనిల్ ఉన్నారు. గత కొన్ని నెలలు గా కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు, కడుపునొప్పి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి కేసులో ఇద్దరికి 20 ఏండ్ల జైలు శిక్ష. ఒక్కొక్కరికి లక్ష జరిమాన

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

గంజాయి తరలిస్తూ పట్టుబడిన ఇద్దరికి 20 ఏండ్ల చొప్పున కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి లక్ష చొప్పుజరిమాన విధిస్తూ.. మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె. ఉమాదేవి గారు తీర్పు వెల్లడించారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్...ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జల్సాలకు అలవాటు పడి, అక్రమార్జన కోసం సీలేరు నుండి తీసుకొచ్చిన గంజాయి కొణిజర్ల మండలం, గద్దలగూడెం గ్రామ శివారులోని పొలాలలో నిలువచేసి 2020 డిసెంబర్ 4 న సుమారు 50 కేజీల గంజాయిని ఇతర ప్రాంతాలకు ఆటోలో తరలిస్తున్న క్రమంలో కొణిజర్ల పోలీసులకు ఇద్దరు నిందుతులు 1) తమ్మిశెట్టి ఆనంద్ 29సం, (తల్లాడ గ్రామం గద్దలగూడెం, కొణిజర్ల మండలం.) 2) గుగులోతు బావసింగ్ !! శంకర్ (కొమ్ముగూడెం గ్రామం జూలూరుపాడ్ మండలం) పట్టుపడ్డారు. కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో విదీశిళీ్ఞ, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. పరిశీలించిన న్యాయమూర్తి.. నిందితులపై మోపిన అభియోగం రుజువు కావటంతో పైవిధంగా తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కు సహకరించివిచారణ అధికారలు అప్పటి ఇన్స్పెక్టర్ వసంత కుమార్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, ఎస్సై మొగిలి, కోర్టు కానిస్టేబుల్ రామారావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (శ్రీ।)) హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున రావు, శ్రీనివాస్,నాగేశ్వరారావు, హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## నేడు తల్లాడలో విద్యుత్ సరఫరా నిలిపివేత

*తల్లాడ, నవంబర్ 19, ప్రభాతవార్త*

తల్లాడ, నారాయణపురం గ్రామాల్లో గురువారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్ కో ఏఈ రాయల ప్రసాద్ తెలిపారు.

# ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించాలి

**నిర్లక్ష్య వైఖరి కనబరిచిన హెచ్ఎం, ఉపాధ్యాయులపై కఠిన చర్యలు**

**ఐటీడీఏ పిఓ బి.రాహుల్**


భద్రాచలం,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కమిషనర్లు, ఇతర ప్రముఖులు మరియు శాసనసభ్యులు వారి పర్యటనలలో తప్పనిసరిగా గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లను పర్యవేక్షిస్తున్నందున ప్రధానోపాధ్యాయులు మీ కాంప్లెక్స్ పరిధిలోని జీపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపరిచి సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని, నిర్లక్ష్య వైఖరి కనబరిచిన హెచ్ఎం, ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సంబంధిత హెచ్ఎం లకు హెచ్చరించారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలోని సమావేశంహాలులో ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంలతో పాఠశాలల పనితీరు మరియు నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉద్దీపకం మరియు కెరీర్ గైడెన్స్ నిర్వహణ సరిగా అమలు పరచడం లేదని నా దృష్టికి వచ్చిందని, హెచ్ఎంలు పనితీరు మెరుగుపరచుకొని సంబంధిత ఉపాధ్యాయులను కెరీర్ గైడెన్స్, ఉద్దీపకం వర్క్ బుక్, రాత్రిపూట స్టడీ అవర్స్ నిర్వహణ పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. సెలవు రోజుల్లో కొన్ని ఇన్స్టిట్యూషన్లలో ఉపాధ్యాయులు ఎవరు ఉండడం లేదని, పిల్లలను ఇష్టం వచ్చినట్లు బయటికి పంపిస్తున్నారని కథనాలు వస్తున్నందున ఇకముందు ఏ ఇన్స్టిట్యూషన్ లో అయితే ఉపాధ్యాయులు సరిగా ఉండరో వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయుల అనుమతి లేకుండా యస్జీటిలు ఎవరు సెలవులు పెట్టకూడదని అన్నారు. హెచ్ఎంలు వారి పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా విజిట్ చేయాలని, ప్రతి పాఠశాలలో టాయిలెట్లు వాష్రూమ్స్ శుభ్రంగా ఉంచి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు.



సంబంధిత హెచ్ఎంలు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, ఎస్జీటీలు సక్రమంగా పని చేసే విధంగా చూడాలని అన్నారు. కెరీర్ గైడెన్స్ నిర్వహణ రెండవ శుక్రవారం నాలుగో శుక్రవారం మీ పరిధిలోని అధికారులను పిలిపించుకొని వారి అనుభవాలను విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించాలని అన్నారు. అలాగే ఈనెల 25, 26, 27 తేదీలలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్ లో చదువుతున్న విద్యార్థులచే సైన్స్ ఎగ్జిబిషన్ పెట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, సంబంధిత హెచ్ఎంలు తప్పకుండా విద్యార్థులను గుర్తించి వివరాలు సేకరించాలని అన్నారు. మూడు, నాలుగు, ఐదు తరగతుల పిల్లలకు ఉద్దీపకం వర్క్ నిర్వహణ గురించి ప్రథమ ఎన్జీవో ద్వారా ప్రతిభ పరీక్షలు ఏర్పాటు చేస్తున్నామని ఉద్దీపకం నిర్వహణ పిల్లలందరూ సన్నద్ధులు అయ్యేలా చూడాలని అన్నారు. అలాగే ఇప్పటినుండి పదవ తరగతి పరీక్షల వంద రోజుల ప్రణాళికలు రూపొందించాలని, వెనుకబడ్డ పాఠశాలలను గుర్తించి పదో తరగతి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలని అన్నారు. క్రీడల పట్ల అభిరుచి ఉన్న విద్యార్థులను గుర్తించి వివరాలు అందజేయాలని కొన్ని ఇన్స్టిట్యూషన్లకు త్వరలో క్రీడ మెటీరియల్ పంపిణీ చేస్తామని అలాగే ట్రైబల్ ఇన్స్టిట్యూషన్లో పనిచేయుచున్న హెచ్ఎం లకు ఉపాధ్యాయులకు త్వరలో క్రీడా పోటీలు నిర్వహించడానికి ప్లాన్ చేస్తున్నామని అన్నారు. హెచ్ఎంలు, సబ్జెక్ట్ టీచర్లు మూడు రోజులుగా నేర్చుకున్న వృత్యంతర శిక్షణ తప్పనిసరిగా మీ పాఠశాలలో అమలు జరిగే విధంగా చేస్తూ, ఇప్పటినుండి హెచ్ఎం లో ఉపాధ్యాయులు ఎస్జీటీలు సబ్జెక్ట్ టీచర్లు అందరూ సమన్వయంతో ఉండి పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులందరూ పరీక్షలు బాగా రాసేలా వారిని నిష్ణాతులు చేసి మంచి రిజల్ట్ వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏసీఎంవో రమేష్ ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.




## ఆటో డ్రైవర్ ఔదార్యం

**అభినందించిన ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఆటో డ్రైవర్ దేవరపల్లి కృష్ణ తన ఆధ్వర్యంలో చాటుకున్నా డు. రోజువారి మాదిరిగానే ప్రయాణికులను ఎక్కించుకొని గమ్యస్థానాలకు చేర్చే క్రమంలో ఒక ప్రయాణికురాలు ఆటోలో తన పర్సు ను మర్చిపోయింది. ఆ సమయంలో అంతగా గమనించని ఆటో డ్రైవర్ తరువాత పర్సు ను గుర్తించి సదరు ప్రయాణికురాలికి అందజేయడానికి అన్వేషించాడు. ప్రయాణికురాలు ఆచూకీ దొరకకపోవడంతో పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు చేరుకొని విషయాన్ని ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి కు వివరించాడు. వెంటనే ఎస్ఐ చొరవ తీసుకొని ప్రయాణికురాలిని గుర్తించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ప్రయాణికురాలకు పరుసు అందించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ దేవరపల్లి కృష్ణను ఎస్సై తిరుపతి అభినందించారు.

## గుంతలు పడ్డ రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలి

చర్ల ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణల పిలుపు మేరకు చర్ల మండలం లోని గుంతలు పడ్డ రోడ్ల సమస్యల పై చర్ల ఎంపీడీవో ఆఫీస్ లో చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కోకన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ లు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో ఈదయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై ఈదయ్య స్పందించి కలెక్టర్, ఐటిడిఏ పిఒకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దొడ్డి తాతరావు మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని మండలాల్లో ఇసుక లారీల వలన ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి రోడ్లను పట్టించుకోకపోవడం వలన రోడ్లు అన్ని గోతులు గుంటలతో నిండి పోయినవి గోతులు తప్ప రోడ్డులు కనిపించడం లేదని, ఇంటి నుండి బండిపై బయటకు వెళ్లిన మనిషి ఇంటికి తిరిగి వచ్చే వరకు బయపడుతున్నారని, అనేక మంది యువకులు చనిపోయారని,ఇసుక లారీల వలన రోడ్లు పాడైనదని,ఒక వంతు దుమ్ము దూళి తో దగ్గు ఊపిరి తిత్తులు పాడైపోతున్నాయని, ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నా రని, చర్ల మండలంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ గొర్ల రాజబాబు జోగిరాజు దినసరపు భాస్కర్ రెడ్డి పంజా రాజు కాకి అనిల్ తూరం రవి కుమార్ గోరింట్ల వెంకటేశ్వరరావు అంబోజి సతీష్ చందామల్ల వాణి కారం కన్నారావు కట్టం కన్నారావు సంతపూరి సతీష్ కనుకు వీరభద్రం వంకాయల కృష్ణ పవన్ సాంబశివరావు చెన్నుమల్ల వంశి ఎడ్ల రాందాసు కుక్కడప్పు సాయి కనితి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

**ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం**

దుమ్ముగూడెం,ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలం ములకపాడు,కటాయిగూడెం, ఆర్లగూడెం, కాశీనగరం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధర రూ.2389లు అందిస్తుందని, అలానే సన్న వడ్లకు రూ.500లు బోనస్ ఇస్తుందని, రైతులు రూ.500లు బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు అకాల వర్షాలు వస్తే భద్రాచలం వ్యవసాయ కమిటీ ద్వారా టార్పాలిన్స్ తీసుకొని రైతుల ధాన్యం తడవకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు ( అబ్బులు),భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ,మాజీ సర్పంచ్ లు మట్టా వెంకటేశ్వరరావు (శివాజీ),పర్ష చిన్నారావు, మాజీ ఎంపీటీసీ సోడే తిరుపతిరావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుంజా శ్రీనివాసరావు, కోడి చంటి, మోతుకూరి శ్రీకాంత్, బొల్లి శేఖర్,కెల్లా శేఖర్ కొమ్ము రంజిత్ కుమార్ ,తోట రమేష్, కొర్స సీతారాములు, ఖాదర్ పాషా, అయ్యప్ప రెడ్డి శ్రీధర్, , కుర్సం మారయ్య, యంబాడి అర్జునరావు, వెంకన్న రాజు, అల్లాడి వెంకటేష్, జీ డీ సత్యనారాయణ, కట్టొజు చంటి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన కుంతి దేవి మహోత్సవాలు

బూర్గంపహాడ్, నంబరు 20, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 21 రోజులుగా కుంతీదేవి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం చివరి రోజు అమ్మవారి ఊరేగింపు తో ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాలలో భాగంగా చివరి నాలుగు రోజులు చాలా ప్రత్యేకంగా నిర్వహిస్తూ ఉంటారు. మాలల ఆడబిడ్డగా కొలిచి జరుపుకునే పండుగను కుంతీదేవిశ్రీకృష్ణ పాండవుల మహోత్సవములు అని కూడా అంటారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మహోత్సవాలలో భాగంగా చివరి నాలుగు రోజులలో మొదటి ఘట్టం గుంటపొడుచుట ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు గుంటపొడిచే కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తరువాత రోజు పుట్ట బంగారం పుట్టనుంచి బంగారం (మట్టి) తీసుకొని అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదికల వద్ద ఉంచారు. మూడవరోజు నోములు కార్యక్రమంలో గ్రామంలోని మహిళలంతా ఉపవాసంతో తమ కుటుంబాలకు మంచి జరగాలని, కోరిన కోరికలు తీరాలని కుంతీదేవికి నోములు, మొక్కుబడులు చెల్లించి మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. నాలుగో రోజు కుంతిదేవి ప్రతిమను పూజారుల సమక్షంలో ఊరేగింపుగా తీసుకువెళ్లి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆడబిడ్డ కు చీర సారే అందించారు. అలాగే చివరి రోజు ఆడబిడ్డ కుంతీదేవి ప్రతిమను ప్రధాన పుర వీధులలో ఊరేగింపు తో ఉత్సవాలు ముగిశాయి.



# సభ్యుల సహకారంతోనే నేస్తం ట్రస్ట్ సేవలు

**ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి**

**బూర్గంపహాడ్ ,నవంబర్ 20, ప్రభాతవార్త:**14 సంవత్సరాలుగా అభాగ్యులకు అండగా చేయి చేయి కలుపుదాం చేయూతనిద్దాం అనే నినాదంతో ప్రారంభించిన నేస్తం ట్రస్ట్ 14 వసంతాలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందని ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి అన్నారు. నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ 14 వ వార్షికోత్సవ వేడుకలు మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్టు సభ్యులందరూ కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ కుటుంబంలోనే సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్న నేటి సమాజంలో నేస్తం ట్రస్టు కుటుంబం మాత్రం ఏకాభిప్రాయంతో ప్రతి ఒక్క సేవా కార్యక్రమం నిర్వహించడం ప్రస్తుత సభ్యుల ఐక్యతకు నిదర్శనమని ఎందుకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా తామంతా ఒక్కటిగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల పై చర్చించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఇంద్ల రాజేష్, సంక సురేష్, బాల నారాయణరెడ్డి, సౌజన్య ,మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కాపు సంఘం కార్తీక మాస వనభోజనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీనగరం దుమ్ముగూడెం గ్రామాలలో గల కాపు సంఘం పతివాడ జగదీష్ లంక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనం లక్ష్మీ నగరంకోట్ల గోపాలకృష్ణ మామిడి తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు కెల్లా వేణు కెల్లా అశోక్ అప్పాజీ శ్రీధర్ శ్రీనివాసరావు,శేఖర్ లంక అబ్బులు శ్రీధర్ కెల్లా వేణు. కెల్లా అశోక్. అప్పాజీ గీతాంజలి శ్రీనివాసరావు. నవకోటి శేఖర్. బైరెడ్డి సురేష్. బైరెడ్డి కిరణ్. బొర్రా సాయి బైరెడ్డి విశ్వ.. పిట్టా శ్రీనివాస్. తాడాల రామారావు. తాళ్లపూడి శేఖర్, పతివాడ జగదీష్, కొండపల్లి కృష్ణ,బైరెడ్డి శివ సురేష్ కిరణ్ సాయి పిట్ట శ్రీనివాస్ తడాల రామారావు తాళ్లపూడి శేఖర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :



సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని, తేమతో సంబంధం లేకుండా పత్తి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగిన భద్రాచలం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ( సిసిఐ ) కఠిన నిబంధనలు కారణంగా రాష్ట్రంలో, జిల్లాలో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అకాల వర్షాలకు కోలుకోలేని దెబ్బతిన్న పత్తి రైతులకు సిసిఐ నిబంధనలు శాపంలా మారాయని అన్నారు. సిసిఐ నిబంధనలో భాగంగా కిసాన్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, స్లాబ్ బుకింగ్ తప్పనిసరి చేయటం, ఈసారి ఎకరాకు ఏడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా సిసిఐ విధించిన నిబంధనలతో పత్తి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. పత్తి తేమ 8 ఉంటేనే గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రకటించడం సరైనది కాదని ఆయన విమర్శించారు. బయట దళారులు తక్కువ ధర ఇచ్చి కొనుగోలు చేయడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. తేమశాతంతో సంబంధం లేకుండా పత్తిని సి.సి.ఐ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగుమతి సుంకాలను ఎత్తివేసి, రైతులపై ఆంక్షలు పెట్టి రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని అన్నారు. తక్షణమే సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్, గ్రామస్తుల ఆధ్వర్యంలో రహదారి మరమ్మత్తులు



ఆళ్లపల్లి 19ప్రభాతవార్త:

మండల కేంద్రంలో లక్ష్మి పురం నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల భారీగా కురిసిన వర్షాల వల్ల రహదారి దెబ్బతిని గుంతలమయం కావడంతో వచ్చిపోయే వాహనాలు బాటసారులకు అనేక ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎస్సై సోమేశ్వర్ వెంకటాపురం గ్రామస్తులతో చర్చించి బుధవారం లక్ష్మీపురం నుండి వెంకటాపురం వెళ్లే రహదారిలో గొత్తికోయ గ్రామం వరకు మొరం పోయించారు. వచ్చిపోయే బాటసారులు గ్రామస్తులు వాహనదారులు రహదారి మరమ్మత్తులు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రహదాలను అభివృద్ధి చేయాలి

**ఎంపీడీవోకు బిఆర్ఎస్ పార్టీ వినతి**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



ప్రధాన రహదారితో పాటు మండలంలో ధ్వంసమైన బీటి రోడ్లు అన్నింటిని తక్షణమే అభివృద్ధి చేయాలని దుమ్ముగూడెం మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ఎంపీడీవోకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రధాన రహదారి నిర్మాణం చేసేంతవరకు దుమ్ము, దూలి లేవకుండా నీటితో తడపాలని,గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్తను ట్రాక్టర్ ల ద్వారా సేకరించాలని,వీధి దీపాలను ఏర్పాటు చేయాలని,త్రాగునీటి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ ఎండీ జానీ పాషా,మాజీ ఎంపీపీ రేసు.లక్ష్మీ, పిఎసిఎస్ డైరెక్టర్ బొల్లి.వెంకటరావు,మాజీ ఉపాధ్యక్షులు అపకా.వీర్రాజు,బీసీ సెల్ అధ్యక్షులు తంతరపల్లివెంకటేశ్వర్లు,నాయ కులు మడకం భూపతి,గోసంగి కిరణ్,పాండ్రారాంబాబు,జిలకర గంగరాజు, ఆపక.వెంకటేష్,అప్పన.సుధాకర్, తాటి వీరయ్య,బిలపాటిలక్ష్మణ రావు,మాజీ సర్పంచ్ లు భూక్యా.చందు,కటిబోయిన.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన

పెనుబల్లి, నవంబర్ 19, ప్రభాతవా ర్త

పెనుబల్లి మండలం విఎం బంజర్ జడ్పీపీ హెచ్ఎస్ స్కూల్ నందు బుధవారం విద్యార్థిని విద్యార్థులకు బాలల వారోత్సవాల సందర్భంగా పిల్లలకు రక్షణ, బాల్యవివాహాలు, బాలల హక్కులు, లింగ వివక్షత, అక్రమ రవాణా, వ్యక్తిగత పరిశుభ్రత వంటి పలు+ అంశాలపై ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి, అనురాధ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం మాట్లాడుతూ పిల్లల యొక్క క్రమశిక్షణ గురించి ఆడపిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్ సత్యనారాయణ, బాలికల కన్వీనర్ ఎస్కే షకీలా, బాలల కన్వీనర్ వంగ రామారావు, అంగన్వాడీ టీచర్స్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రధాన సమస్యలు పరిష్కరించాలి

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి**



భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం మండలంలో ప్రధాన రహదారులపై నిత్యం వందలాదిగా వాహనాలు అలాగే ఇసుక లారీలు తిరగడం వల్ల రోడ్ల ధ్వంసం అవుతున్నాయని, పట్టణంలోని ఐటిడిఏ రోడ్డు నిత్యం వేలాది వాహనాలు కళాశాల పాఠశాల విద్యార్థులు వెళ్లే ప్రధాన రహదారి గుంటల మయంగా మరి ప్రజల ఇబ్బందులు పడుతున్నారని,ఐటీడీఏ రోడ్డు తక్షణం మరమ్మతులు చేయాలని భద్రాచలం మండల పరిధిలోని గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించాలని మీద డిమాండ్ల పరిష్కారం కొరకు భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి బొగ్గ నారాయణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణ చంద్రరావు,సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్,అయినాల రామకృష్ణ నరసింహులు, బాసిపోయిన మోహన్ రావు, కొలిపాక శివ తదితరులు ఉన్నారు.

# సిపిఐ బస్సు జాత ముగింపు సభను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జోడోఘాట్ లో ప్రారంభమైన బస్సు జాత ముగింపు సభ ఈ నెల 22 న భద్రాచలంలో ముగుస్తుందని, ఈ సభ విజయవంతానికి కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పిలుపు నిచ్చారు.బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గంలోకి బస్సు జాత ప్రవేశిస్తుందని, ఇల్లందు పట్టణములో భారీ ర్యాలీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. అక్కడనుండి టేకులపల్లి మీదుగా పాల్వంచకి ప్రవేశించే బస్సు జాతకు ఘన స్వాగతం పలుకుతారని, పాల్వంచలో ర్యాలీ అనంతరం సభ నిర్వహించి అక్కడనుండి బూర్గంపాడు మండలంలోకి ప్రవేశించిన అనంతరం ఐటిసి పిఎస్పీడీ అతిథి గృహంలో బస చేస్తారని అన్నారు. 22వ తేదీ సారపాక నుంచి బస్సు జాత ప్రారంభమవుతుందని సారపాక సెంటర్లో వందలాదిమందితో ర్యాలీ నిర్వహిస్తారని చెప్పారు. అంబేద్కర్ సెంటర్లోని విప్లవ వీరుల విగ్రహాల వద్ద భారీ బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఈ బహిరంగ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు పాటుపడాలని తెలిపారు. డిసెంబర్ 26న శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఖమ్మం కేంద్రంగా ఐదు లక్షల మందితో కనివిని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఈ వేడుకకు 45 దేశాల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. ప్రచార జతలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, కలవేన శంకర్, కలకోట కాంతయ్య, మణికంఠ రెడ్డి, పల్లె నర్సింహా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పు శెట్టి రాహుల్, మువ్వ వెంకటేశ్వర రావు, జిల్లా సమితి సభ్యులు రామిరెడ్డి సబ్కా నాగేశ్వరరావు పేరాల శ్రీనివాస్ సాధనపల్లి సతీష్ నిమ్మల రాంబాబు, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తెల్లం**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

భారతదేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న, ఇందిరాగాంధీ జయంతి వేడుకలు బుధవారం దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ముందుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవలను కొనియాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు ( అబ్బులు),భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ,మాజీ సర్పంచ్ లు మట్టా వెంకటేశ్వరరావు (శివాజీ),వర్ష చిన్నారావు, మాజీ ఎంపీటీసీ సోడే తిరుపతిరావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుంజా శ్రీనివాసరావు, కోడి చంటి, మోతుకూరి శ్రీకాంత్, బొల్లి శేఖర్,కెల్లా శేఖర్ కొమ్ము రంజిత్ కుమార్ ,తోట రమేష్, కోర్స సీతారాములు, ఖాదర్ పాషా, అయ్యప్ప రెడ్డి శ్రీధర్, , కుర్సం మారయ్య,యంబాడి అర్జునరావు,వెంకన్న రాజు,అల్లాడి వెంకటేష్, జీడీ సత్యనారాయణ కట్టోజు చంటి తదితరులు పాల్గొన్నారు.



# ఎంచుకున్న సబ్జెక్టును బట్టి కెరియర్ లక్ష్య సాధన సులభం

**పదో తరగతి తరువాత కెరియర్ గైడెన్స్ పై అవగాహన అవసరం**

బూర్గంపహాడ్,నంబరు 20, ప్రభాతవార్త:

పదవ తరగతి తరువాత విద్యార్థులు ఎంచుకున్న సబ్జెక్టును బట్టి కెరియర్ లక్ష్యసాధన సులభం అవుతుందని కెరియర్ గైడెన్స్ ట్రైనర్ ఎండి ఖాసిం అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల లో ప్రిన్సిపల్ వెంకట గీతా జ్యోతి అధ్యక్షతన జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ పై విద్యార్థినీలకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రైనర్ మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీలు భవిష్యత్తులో డిమాండ్ ఉన్న వాటిపై లక్ష్య సాధన చేయాలని వివరించారు. వ్యక్తిగత లక్ష్యాలకు ఇష్టమైన సబ్జెక్టు ద్వారా ఉన్నత చదువులు, వ్యక్తిగత లక్ష్యాలకు తగిన కెరియర్ ను ఎంచుకోవడం ఎలా అనే అంశం పై విద్యార్థినీలకు వివరంగా మార్గదర్శనం చేశారు. ఈ క్రమంలో విద్యార్థినీలు తమకున్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల కోసం సైకోమెట్రిక్ టెస్ట్ నిర్వహించారు ఈ పరీక్ష ఆధారంగా వారి ఆసక్తి నైపుణ్య అతను భవిష్యత్తు ఆలోచనలకు అనుగుణంగా కెరియర్ ఎంచుకునే విధంగా అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్లను, డ్రైనేజీలను వెంటనే మరమ్మతులు చేయాలి

పాల్వంచ టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు రోడ్లపై తట్టెడు మట్టి పోయలేదు, కొత్త రోడ్ల నిర్మాణం చేయడం లేదు. గ్రామ పంచాయతీలకు రెండు సంవత్సరాల నుండి ఎన్నికలు నిర్వహించకపోవడం వలన పాలకవర్గాలు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడి రోడ్లు మొత్తం గుంటలమయంగా మారి రోడ్డుకు ఇరుపక్కల పిచ్చి చెట్లు మొలిసి రహదారులని అస్తవ్యస్తంగా మారాయి. డ్రైనేజీలలో చెత్త, చెదారం, మురుగునీరు పేరుకుపోయి దుర్గంధంగా తయారయ్యాయని ఈ సమస్యలపై భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు బుధవారం పాల్వంచ మండలంలోని పలు సమస్యలను



వెంటనే పరిష్కరించాలని పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి ల ఆధ్వర్యంలో పాల్వంచ ఎంపీడీవో ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, పూజల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, కాలేరు అఖిల్ మహర్షి, తోట ప్రవీణ్, పోసారపు అరుణ్ కుమార్, మహమ్మద్ ఆదిల్, కుమ్మరి కుంట్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు

పాల్వంచ టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త:



పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం పాటుపడిన మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కొనియాడారు. భారత మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ, దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో కొత్వాల ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పాల్వంచ దమ్మపేట సెంటర్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్టీయూసి నాయకులు జలీల్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, కాల్వ భాస్కర రావు, ఆచార్యులు, పైడిపల్లి మహేష్, చెన్నూరి రాము, కాపర్తి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు నచ్చిన క్రీడలలో ప్రోత్సాహం అందించి...

**- ముగిసిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు పాల్గొన్న ఎమ్మెల్యే పాయం, ఐటీడీఏ పిఓ రాహుల్...**

పాల్వంచ రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త:



విద్యార్థుల ప్రతిభ పాటవాలు, నైపుణ్యాలు వెలికి తీసి వారికి నచ్చిన క్రీడలలో ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పతకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించడానికి ఈ క్రీడలు దోహదపడతాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నాడు కిన్నెరసాని లోని క్రీడా పాఠశాల మైదానంలో ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన విద్యార్థినీ విద్యార్థుల జోనల్ స్థాయి క్రీడా పోటీలు ముగింపు సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజన విద్యార్థినీ విద్యార్థుల వారిలో దాగివున్న నైపుణ్యాలను ప్రతిభాపాటవాలను వెలికి తీసి వారికి నచ్చిన క్రీడలలో పాల్గొని బాగా




సాధన చేసి జాతీయ అంతర్జాతీయ ఈ క్రీడలలో పాల్గొనే విధంగా వారికి ప్రత్యేకత ఇచ్చి పతకాలు సాధించి గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లకు మంచి పేరు వచ్చేలా చేయడానికి ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఒక ఛాలెంజ్గా తీసుకొని మీరు ఏ క్రీడలలో అయితే పాల్గొంటారో తప్పనిసరిగా మీలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీసుకొని పతకాలు సాధించాలని అన్నారు. ప్రతిరోజు చదువుతోపాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా సాధన చేస్తూ ఉండాలని ,మీరు అనుకున్న లక్ష్యం సాధించేవరకు విశ్రమించకూడదని అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ... జిల్లాస్థాయిలో మంచి క్రీడా ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి ఏటూరునాగారంలో రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొంటారని అన్నారు. ప్రత్యేకమైన స్పోర్ట్స్ అధికారి పర్యవేక్షణలో పీడీలు, పీఈటీలు ప్రత్యేక శ్రద్ధతో ఈ క్రీడలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, ఏటీడీవోలు చంద్రమోహన్, శ్రీమతి భారతి దేవి, జి సి డి వో అలివేలు మంగతాయారు, ఏ ఎస్ ఓ వెంకటనారాయణ, పిడీలు వెంకటేశ్వర్లు, నగేష్, బాలసుబ్రమణ్యం, హరికృష్ణ, సైదులు, నరసయ్య, వీరాంజి, హర్ష, సకారం, ప్రసాద్, మోతిలాల్, పీఈటీ అంజయ్య, ఎస్ నాగేశ్వరరావు, రాంబాబు, ప్రధానోపాధ్యాయులు శంకర్ పాల్గొన్నారు.

## రోడ్లు మరమ్మత్తులు చేయాలి...

**- ఎంపీడీఓ కార్యాలయంలో వినతి**

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో బి ఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు నిరసన కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని వెంకటేశ్వర కాలనీ పంచాయతీ నుండి హేమచంద్రపురం కారుకొండ క్రాస్ రోడ్ వరకు, లోతు వాగు ఏరియాలోని గిరి ప్రసాద్ కాలనీ వద్ద ఇల్లందు రోడ్డు మరియు,లోతు వాగులోని మాదిగపోలు క్రాస్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు ఉన్న రోడ్డు అదేవిధంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఇంటర్నల్స్ రోడ్లు గుంటలు ఏర్పడి అధ్వానంగా ఉన్నందున వాటిని వెంటనే శాశ్వతంగా మరమ్మత్తులు చేపట్టాలని లక్ష్మీదేవి పల్లి మండలం ఎంపీడీవో గారికి డిమాండ్ నోట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, ఆత్మ కమిటీ డైరెక్టర్ పొగాకు వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ మెంబర్లు శ్రీకాంత్ నాయక్ ,పోదిలి వెంకటాచలం, చిర్రా వెంకన్న ,కోట రాంబాబు, గోనె సురేష్ ,తంబళ్ల శ్రీనివాస్ ,కొంపల్లి వెంకన్న పరిపూర్ణ చారి, రాజావరపు మురళి ,రాంజీ బోడ బాలు ,రేగళ్ల సురేష్ జల్లారపు ప్రవీణ్, గడ్డిగుట్ట హుస్సేన్, మంగ్య తదితరులు పాల్గొన్నారు.




## వయోవృద్ధుల సంక్షేమంమే ప్రభుత్వ ప్రాధాన్యం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, నవంబర్ 19 ప్రభాతవార్త:

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కటింగ్ చేసి వేడుకలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో కుటుంబాలు వయోవృద్ధులను నిర్లక్ష్యం చేసే పరిస్థితులు పెరిగిపోతున్నాయని, ఒంటరితనం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు వంటి అంశాలు వృద్ధులను బాధిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని తెలిపారు. పోషణ భృతి పొందాల్సిన వృద్ధులకు చట్ట ప్రకారం భృతి అందుకునేలా జిల్లా సంక్షేమ శాఖ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లతో సమన్వయం చేసి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.




ఆయుష్మాన్ భారత్ కార్డుల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్లు చేపడుతున్నామని, వృద్ధులందరికీ ఆరోగ్య మరియు జీవన భీమా పథకాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమాల నిర్వాహకులు, వయోవృద్ధుల అసోసియేషన్ సభ్యులు, వృద్ధుల సంక్షేమానికి సేవలందిస్తున్న వ్యక్తులను సన్మానించారు. అదనపు కలెక్టర్ విద్య చందన, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు సురేష్, సందీప్, కృష్ణయ్య, శివప్రసాద్, యూసఫ్, శివరామ్, భూషణ్ రావు, వెంకటేశ్వర్లు, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, పద్మశ్రీ, వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వయోవృద్ధులు , తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన రోడ్లు సమస్యలు పరిష్కరించండి...

**- భారత రాష్ట్ర సమితి నాయకులు వినతి**

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 19,ప్రభాతవార్త:

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుతో అశ్వారావుపేట నియోజకవర్గం నాయకుడు మెచ్చా నాగేశ్వరావు, అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అప్పర్ డివిజన్ క్లర్క్(యూడిసి)శ్రీనివాసరావు కు వినతి పత్రాన్ని నాయకులు,కార్యకర్తలు బుధవారం అందజేశారు. రోడ్లపై ఏర్పడిన గుంతలతో ప్రయాణికులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమని.



గతంలో ప్రమాదాలు నెలకొన్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని. ప్రమాదకరంగా మారిన రోడ్లపై గుంతల సమస్యలను పరిష్కరించాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు భారత రాంబాబు,చల్లా రాంబాబు,రాఘవులు, జంగాల ఉమా, ఇనపనూరి రాంబాబు,చల్లా రమేష్,లతావర్తి కృష్ణ,గుడిమెట్ల శ్రీకాంత్, ఒరగంటి హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ తదితర నాయకులు ఉన్నారు.

# మృత్యుంజయ స్వామి దేవాలయంలో ఘనంగా లక్ష బిల్వార్చన

**మధిర, నవంబర్ 19 ప్రభాతవార్త:** మధిర పట్టణంలోని వైరా నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ మహిమాన్విత మృత్యుంజయ స్వామి దేవాలయంలో (శివాలయం) బుధవారం కార్తీక మాసం చివరి రోజున లక్ష్యబిల్వార్చన పూజాక్రతువును ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో మహాశివునికి భక్తులు పెద్ద ఎత్తున తెల్లవారుజామున ప్రారంభమైన అభిషేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ఈవో కొత్తూరు జగన్మోహన్ రావు శివునికి ఇష్టమైన మారేడు దళాలను మారేడు



చెట్ల నుండి భక్తుల సహాయంతో లక్ష ఆకులను సేకరించి లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు రాయపోలు సత్యనారాయణ శర్మ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈవో మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా మధిర మృత్యుంజయ స్వామి దేవాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. లక్ష బిల్వార్చన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..

**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖా ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామి , మాజీ సర్పంచ్ సైదా నాయక్ ఇందిరమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ ఇందిరమ్మ సేవలను కొనియాడారు. వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.ఇందిరా గాంధీ కేవలం 5 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వస్తువులను బహిష్కరించే ఉద్యమంలో పాల్గొని, తనకు ఇష్టమైన ఇంగ్లండ్‌లో తయారైన బొమ్మను కాల్చేశారు! 12 ఏళ్లకే "వానర సేన" అనే పిల్లల సంస్థను స్థాపించి, స్వాతంత్ర్య సమాచారాన్ని రహస్యంగా పంపే వారని, గూంగీ గుడియా" నుంచి "ఉక్కు మహిళ" గా పేరు పొందారని,1971 యుద్ధంలో 90,000 మంది పాక్ సైనికులు లొంగిపోయేలా చేసి అప్పటి ప్రతిపక్ష నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి చేత "దుర్గా దేవి" లా కీర్తింపబడ్డరని బీపీ నాయక్ అన్నారు. 14 బ్యాంకులను జాతీయం చేశారని,



పేదరిక నిర్మూలనకు కృషి చేశారని, హరిత విప్లవం కు నాంది పలికారని ఇలా అనేక పనులు చేసి ఈ దేశం కోసం ప్రాణ త్యాగము చేసిన మాతృమూర్తి అని, అలాంటి గొప్ప వారు చాలా అరుదు గా పుడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బానోత్ జ్వాల, ప్రధాన కార్యదర్శి గుగులోతు వేణు గోపాల్, భూక్యా భద్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, అంతోటి వెంకటేశ్వర్లు,యార్లగడ్డ కృష్ణయ్య, వజ్రాల రామాచారి, గోంగూర పద్మ, భూక్యా బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, నవంబర్ 19 ప్రభాతవార్త:** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ జిల్లాలో నమోదవుతున్న కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ, శాఖలవారీగా చేపట్టాల్సి న కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంపై పడుతున్న ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, శాఖలు నిరంతర పర్యవేక్షణతో కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో దీనిని మరిన్ని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలకు విస్తరించాల్సి న అవసరం ఉందని అన్నారు. యువతను మాదకద్రవ్యాల అలవాటు వైపు మళ్లకుండా




ఆరోగ్యకరమైన దిశలో నడిపేందుకు శని, ఆదివారాల్లో క్రీడా కార్యక్రమాలు, జుంబా డాన్స్, ట్రెక్కింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పాల్వంచలోని శ్రీనివాస గుట్టలో ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమం చేపట్టి, అక్కడ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీశాఖ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం వనవిహారాల్లో కుటుంబాలు, పిల్లలు ఉపయోగించే సౌకర్యాలను మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు కనిపించిన వెంటనే సమాచారాన్ని పోలీసులకు చేరవేసి తక్షణ చర్యలు నిర్ధారించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, పోలీస్, అటవీశాఖ అధికారులు, డ్రగ్ కంట్రోల్ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మహిళలకు కోటి చీరలు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పండగ వాతావరణం..

**- కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు**



**కొత్తగూడెం, నవంబర్ 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, గౌరవం మరియు ఆర్థిక స్వావలంబనను బలపరచడంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో



రాష్ట్రవ్యాప్త వీడియో కాన్ఫరెన్స్ బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేణు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలకు కోటి చీరల పంపిణీని ప్రారంభించిందని తెలిపి, ఈ కార్యక్రమం తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించాలని, మండల కేంద్రాల్లో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో చీరల పంపిణీని పండగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. మహిళల ఆర్థిక పురోగతికి ఆర్టీసీ ఉచిత ప్రయాణం, యూనిఫారమ్ కుట్టే బాధ్యతలు, ఇందిరా మహిళా శక్తి బజార్, అమెజాన్‌తో ఒప్పందాలు జరుగుతున్నాయని మహిళలు తయారు చేసే వస్తువులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ సంకల్పమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.




# పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటడం తప్పనిసరి

**- షేర్ సేవ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన విద్యార్థులు**

**మధిర నవంబర్ 19 ప్రభాతవార్త :**




పర్యావరణ పరిరక్షణకు భవిష్యత్ మానవాళి ఆరోగ్యమునగడకు మొక్కలు పెంపకం తప్పనిసరి అని షేర్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దెందుకూరుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సుస్థిర అభివృద్ధి కొరకు మొక్కల ను విద్యార్థుల ఆధ్వర్యంలో నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణమును రక్షి ంచండి భవిష్యత్ కు పునాది వేయండి అనే నినాదం తో మొక్కలు నాటలని కోరారు. హెల్త్ సూపర్వైజర్ లంక కొండయ్య మాట్లాడుతూ వాతావరణ మార్పు ప్రజల జీవితాలను మరియు ఆరోగ్యాన్నివివిధ మార్గాలలో ప్రభావితం చేస్తుంది అని అందుకే ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని చెపుతూ పాటల రూపంలో పాడారు. గ్రీన్ మధిరను చేయుటకు నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజి, న్యూఢిల్లీ వారి సౌజన్యంతో మొక్కలు నాటడం వాటిని సంరక్షణ మరియు అవగాహనా, హైస్కూల్ స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతి ప్రదానం చేయటం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో విజయరాజ్, శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు విద్యార్థులు షేర్ సిబ్బంది హనుమంతరావు, రామిరెడ్డి, శ్రీకాంత్ పాల్గొని మొక్కలు నాటారు.

# ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు


**మధిర నవంబర్ 19 ప్రభాతవార్త :** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి, జాతీయ ఏకత కోసం ఆమె చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆమె చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుందన్నారు. గ్రామీణ ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయంఅని పేర్కొన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ల చిలువేరు బుచ్చిరామయ్య అదురి శీను కర్నాటి రామారావు, పతేపరపు సంగయ్య మైలవరపు లక్ష్మి స్వాతి షేక్ జహంగీర్ సాలిక సురేష్ పగిడిపల్లి దేవిడ్, ఊట్ల రాంబాబు, కోటా దేవిడ్, మైలవరపు చక్రి, షేక్ గౌసుద్దీన్, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లు, తాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ నిరసన

**రుద్రంపూర్, నవంబర్ 19 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండలంలో తీవ్రంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు, పారిశుద్ధం, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించి, వినతిపత్రం సమర్పించారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కంతారావు పిలుపు మేరకు మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య , ముత్యాల రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకొని నిరసన తెలిపారు. మండలంలో రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రయాణానికి తీవ్ర ఆటంకాలు కలిగిస్తున్నాయని, గతంలో ఈ సమస్యలపై పలుమార్లు డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించినా



కూడా ప్రభుత్వంలో ఎటువంటి కదలిక రాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి గారు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రంగరాజు రాజేష్ గారు, సాగర్, రమేష్, శ్రీకాంత్ నాయక్, రవి, మనోహర్, దీపక్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, ఎండి యూసుఫ్, కలకోట ఐలయ్య, బోనగిరి శ్రీకాంత్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంపెనీ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణపై సమీక్షా సమావేశం..

**రుద్రంపూర్, నవంబర్ 19 ప్రభాతవార్త:**

ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాకు నిర్ణయించడమైనది అందులో భాగంగా బుధవారంన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన జిఎం ఛాంబర్లో కార్పొరేట్ వెల్ఫేర్ వింగ్, స్పోర్ట్స్ అధికారులు, కొత్తగూడెం ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ నిర్వహణ మన కొత్తగూడెం ఏరియా ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ లో నవంబర్ 28, 29, 30 వ తేదీలలో నిర్వహించుటకు అనుమతులు ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ఎం. బలరాంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, కంపెనీ లెవెల్ లో జరుగుతున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు




ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, ఎస్ఓఎం ( ఎన్విరాన్మెంట్) టి సత్యనారాయణ, మెడికల్ సూపరింటెంట్ ఏం పరశురాములు, సివిల్ అధికారి రాజారామ్, డివైపిఎం సునీల్, సీనియర్ పిఓ మజ్జి మురళి, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంసీ పాస్నెట్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్లు బాగు చేయాలి

### - బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త:**

గుంతలమయమైన రోడ్లను బాగు చేసి, కొత్తగూడెం కార్పొరేషన్లో సమస్యలు పరిష్కరించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సీతాలక్ష్మి శ్రీ అన్నారు. గత మూడు నెలల కాలం నుంచి భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా గుంతలమయమైన రోడ్లను బాగు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగిందని అన్నారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి రామవరం గోధుమ వాగు బ్రిడ్జి మీద నిరసన తెలిపారు. పాడైన రోడ్లు బాగు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికల పార్టీ ఇంచార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రోడ్లు బాగు చేయాలని అధికారులకు వినతి పత్రాలు



ఇచ్చినా అధికారుల తీరులో మార్పు రావడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం వ్యాప్తంగా ఎక్కడ గుంతలకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవన్నారు. తక్షణమే కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, అంబుల వేణు, తోగరు రాజశేఖర్, తాండ్ర శీను, పల్లపురాజు దూడల కిరణ్, హుస్సేన్, పిల్లి కుమార్, రామిళ్ళ మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు...

### - మహిళలకు ముగ్గులు, గోరింటాకు పోటీలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 19 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీ, గోరింటాకు పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెల్లా అరుణ సేఫ్టీ ఉమెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ముఖ్య అతిథిగా పాల్గొని నేడు సమాజంలో మహిళలకు భద్రత లేదని చిన్నపిల్లల దగ్గర నుంచి వారి వరకు ప్రతి ఒక్కరూ వారికి వారే రక్షణను కల్పించుకోవాలని మనోధైర్యంతో ఉండాలని ధైర్యం కోల్పోవద్దని ఆలకి సపోర్టింగ్ గా పోలీస్ డిపార్ట్మెంట్ భరోసా ఉందని ఒక మహిళ ఒక మహిళ చదవడం వల్ల కుటుంబంతో పాటు సమాజంలో కూడా ఒక మంచి స్థానం ఉంటుందని, మహిళల ముందుకు రావాలని ప్రతి రంగంలో



మహిళలు రాణించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు మణి మృదుల, గ్రంథ పాలకులు మధుబాబు అనే రుక్మిణి సిబ్బంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాఠకులు పాల్గొన్నారు. తదనంతరం 108 వ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలుగు బోధనకై పిజిటి అభ్యర్థులకు ఆహ్వానం..

### - సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్

**అన్నపురెడ్డిపల్లి,నవంబర్ 19,ప్రభాతవార్త:**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు కళాశాల్లో విద్య సంవత్సరం 2025 26 లో స్వల్పకాలిక ప్రాతిపదికన విద్యార్థులకు తెలుగు బోధించేందుకు పోస్ట్ గ్రాడ్యుయేట్ టిచర్ (పిజిటీ)విద్య అర్హత కలిగిన అభ్యర్థి కావాలని.సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ టి బాలరాజు తెలియజేశారు.తెలుగు బోధనలో అనుభవం ఉండి.ఆసక్తిగల పురుష అభ్యర్థులు.నవంబర్ 21(శుక్రవారం)న ఉదయం 10 00 గంటలకు కళాశాల్లో జరుగు తెలుగు బోధన ప్రదర్శనకు నేరుగా హాజరుకావాలని కోరారు.బోధన శైలిని బట్టి పారదర్శకంగా అభ్యర్థి ఎంపిక జరుగుతుందన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం...

### - ఎండి రజాక్ అండ్ బ్రదర్స్‌ను అభినందించిన డైరెక్టర్

**రుద్రంపూర్, నవంబర్ 19 ప్రభాతవార్త:**



రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని సింగరేణి సంస్థ ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఖమ్మం శరత్ మాక్సివిజన్, హైదరాబాద్ యశోహాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు బాబుక్యాంప్ నెహ్రూ బొమ్మ వద్ద ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కె గౌస్ అధ్యక్షతన ఉచిత కంటి వైద్య, మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొన వారి చేతుల మీదుగా ఉచిత కంటి పరీక్షలు, మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి, మనకున్న దాంట్లో పేదలకు దానం చేసి సేవ గుణం అలవర్చుకున్న రజాక్ అండ్ బ్రదర్స్ కుటుంబ సభ్యులకు అభినందించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ బాబు క్యాంప్ నెహ్రూ బొమ్మ నందు ఉచిత కంటి మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్, ఫాతిమా రజాక్, ఐఎన్టియుసి నాయకులు ఎస్కె గౌస్, దుర్గారాశి వెంకన్న,పోచం శ్రీనివాస మల్లారపు కొమరయ్య,కే నట్రాజ్, సీతారామరాజు, జల్లి కిరణ్,దాసి రవీందర్, కుంచ సత్యనారాయణ, రవీందర్, నాగరాజు, డి .శ్రీనివాస్, పాషా,రాము,రామకృష్ణ ,శరత్ కంటి, యశోద హాస్పిటల్స్ హైదరాబాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఐహెచ్ ఆధ్వర్యంలో వితరణ...

**రుద్రంపూర్, నవంబర్ 19 ప్రభాతవార్త:** నేల మీద ఉన్న వారిని ఆదుకోండి, సృష్టి కర్త అయిన దైవం మిమ్మల్ని ఆదుకుంటాడు అని జమాతే ఇస్లామి హింద్, రుద్రంపూర్, రామవరం శాఖ ప్రతినిధులు తెలిపారు. ప్రతి సంవత్సరం చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసే వారమని, ఈ సంవత్సరం స్వేటర్స్ పంపిణీ చేస్తున్నామని అధ్యక్షులు మాజిద్ రబ్బానీ తెలియజేశారు. చమన్ బస్తీ లోని జ్యోతి, బుడిద గడ్డ లోని వృద్ధాశ్రమం లోని వృద్ధులకు జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో. స్వెట్టర్లు పంపిణీ చేశారు. సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని మానవులంతా ఆయన దాసులే అని సహాయం చేసేటప్పుడు కుల మతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ మన్నాన్, షమీం, పర్వీన్ సుల్తానా, అయేషా, ఇఖ్రా, పాల్గొన్నారు.



# పొదిల వారి వివాహ వేడుకకు డిప్యూటీ సిఎంకి ఆహ్వానం

**ఖమ్మం అర్బన్, నవంబర్ 19(ప్రభాతవార్త):**

హైదరాబాద్ నవంబర్ 19జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ శశికళ దంపతులు కుమార్తె వివాహ వేడుకకు రావలసిందిగా తెలంగాణ డిప్యూటీ సిఎమ్ దంపతులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క నందిని గార్లను స్వయంగా హైదరాబాద్ ప్రజా భవన్ కు వెళ్లి కలిసి వివాహ వేడుకకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించిన పొదిల రవికుమార్ .. తన కూతురు వివాహ వేడుకకు తప్పనిసరిగా వచ్చి నూతన వధూవరులకు ఆశీస్సులు అందచేయవలసిందిగా మల్లు భట్టి విక్రమార్క దంపతులకు శుభలేఖ అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్ మరియు ముదిగొండ మండల కాంగ్రెస్



అధ్యక్షులు కొమ్మినేని రమేష్ పాల్గొన్నారు..




# నాట్య విపంచి పురస్కారం సాధించిన త్రివేణి విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 19, ప్రభాతవార్త:**

శ్రీ డాన్స్ అకాడమీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన బాల్య నాట్యోత్సవం 25 లో ఖమ్మం త్రివేణి పాఠశాల 9వ తరగతికి చెందిన హేమశ్రీ లేఖ 7వ తరగతికి చెందిన హరిణి కీర్తి, నాట్య విపంచి పురస్కారం సాధించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో హేమశ్రీ లేఖని హరిణి కీర్తిని, ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి



కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నీస్ విజేతగా ఎస్‌బిఐటి విద్యార్థి

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 19, ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలలో తమ కళాశాలకు చెందిన ఎం.బి.ఏ., మొదటి సంవత్సర విద్యార్థి రెడ్డి సాయిశివ ప్రథమ స్థానంలో నిలిచాడని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొనగా సాయిశివ మొదటి స్థానంలో నిలవడం తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఈ నెల చివరి వారంలో రాష్ట్ర స్థాయి, డిసెంబరు నెల మొదటి వారంలో జాతీయ స్థాయి పోటీలలో కూడా ప్రతిభను కనబరచాలని ఆశించారు. ఈ సందర్భంగా విజేత సాయిశివను కళాశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు.విద్యతో పాటు తమ కళాశాల విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణను అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు..

- అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ..
- మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు..
- రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు..



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

రాత్రివేళలోపెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు .అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను



చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిరక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు.ముఖ్యంగా మద్యం మత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అదేశించారు.ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్ళ చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు..

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థుల ఎడ్యుకేషనల్ ట్రిప్

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 19:**

స్థానిక శ్రీనగర్ కాలనీ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులకు ప్రత్యక్ష అభ్యస నఅనుభవాలు కల్పించుటకు స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ యాజమాన్యం ఫీల్డ్ ట్రిప్‌లను నిర్వహించారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులకు పాడి పరిశ్రమ, పాలఉత్పత్తి నిల్వచేయడం వంటి అంశాల పైన అవగాహన ప్రత్యక్ష అభ్యస నఅనుభవాలు కల్పించుటకు తెలంగాణ విజయ డెయిరీ కేంద్రాన్ని సందర్శించడం జరిగినది విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల ఉత్పత్తి కేంద్రములోని వివిధ విభాగాలను, యంత్ర సామాగ్రిని ప్రత్యక్షంగా చూస్తూ పాల నుండి వివిధ రకాల పదార్థాలు ఎలా ఉత్పత్తి చేయబడతాయో వాటిని ఎలా నిల్వచేసి అమ్మకానికి ఉంచుతారో తెలుసుకొని కొత్త అనుభూతిని విజ్ఞానాన్ని పొందడం జరిగినది. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాలను పెంపొందించుటకు ఫీల్డ్ ట్రిప్స్ ఉపయోగపడతాయని తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ప్రత్యక్షంగా చూడటం వలన సంపూర్ణమైన జ్ఞానాన్ని పొంది సృజనాత్మకత నైపుణ్యాలు పెంపొందించుటకు విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్స్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ కె.రవికుమార్, జూనియర్ ఇంజనీర్ నాగమణి , ప్రిన్సిపాల్ పి.వి.ఆర్. మురళీమోహన్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గోన్నారు.



# జిల్లాలో చిన్ననీటి వనరుల గణనను పకడ్బందీగా నిర్వహించాలి...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, నవంబర్ 19 ప్రభాతవార్త:**

జిల్లాలోని చిన్ననీటి వనరుల లెక్కను అత్యంత పకడ్బందీగా, శాస్త్రీయంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులు కు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దేశవ్యాప్తంగా ఐదేళ్లకొకసారి నిర్వహించే 7వ మైనర్ ఇరిగేషన్ - రెండవ వాటర్‌బాడీస్ సెన్సస్ కార్యక్రమాన్ని జిల్లాలో ఎలా అమలు చేయాలన్న అంశంపై జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల గణనను సమగ్ర ప్రణాళిక ప్రకారం పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా 2000 హెక్టార్లలోపు విస్తీర్ణం గల జలవనరుల గణనను మొబైల్ అప్లికేషన్ ద్వారా మాత్రమే చేపట్టాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. ముందుగా ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నమూనా గణన పూర్తిచేసిన అనంతరం మిగతా గ్రామాల్లో గణన కొనసాగించాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో చిన్న నీటి వనరుల గణన కోసం అవసరమైతే ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్



అసిస్టెంట్లను కూడా ఎన్యూమరేటర్లుగా వినియోగించాలని ఆయన సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు, లిఫ్ట్ ఇరిగేషన్ నీటి నిల్వ ప్రాంతాలు, బోర్వెల్ కు సంబంధించిన జలవనరులు సహా ప్రతీ నీటి వనరుకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరణ అనివార్యమని ఆయన పేర్కొన్నారు. గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి ఎన్యూమరేటర్లకు జిల్లా మరియు మండల స్థాయిలో తక్షణ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, మొబైల్ యాప్ వినియోగం, క్షేత్రస్థాయిలో సమాచారం సేకరణ, వంటి అంశాల్లో స్పష్టమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, సి పి ఓ సంజీవ రావు, భూగర్భ జలాల అభివృద్ధి శాఖ అధికారి రమేష్, ఇరిగేషన్ ఈఈ అర్జున్, పంచాయతీరాజ్ ఈఈ , శ్రీనివాస్ , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు బయ్యారం క్రాస్ రోడ్డు మరమ్మతులు తక్షణమే చేపట్టాలి

## - మణుగూరు అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు



**మణుగూరు ప్రభాతవార్త, నవంబర్ 19:**

మణుగూరు బయ్యారం క్రాస్ రోడ్డు వరకు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టి, లైటింగ్ ఏర్పాటు చేసి, ప్రమాదాలను నివారించాలని, దుమ్ము, దూళి నివారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని మణుగూరు మండల అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మణుగూరు పట్టణం లోని స్నేహ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు, సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల,సంఘానాయకులు మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు గుంతల మయంగా తయారై, లైటింగ్ లేక అనేక ప్రమాదాలు జరిగి, అనేక మంది మరణిస్తున్నారని, అనేక మంది గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలు పడ్డ దగ్గర రోడ్డు మరమ్మతులు చేయాల్సిన అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ, యాష్ కంకర పోసి చేతులు దులుపుకోవడం వలన విపరీతమైన దుమ్ము, దూళీ లేస్తూ ప్రయాణికులు ఈ ప్రాంతం గుండా ప్రయాణించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ రహదారి గుండా నిత్యం వందలాది ఇసుక లారీలు, బొగ్గు టిప్పర్లు ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయన్నారు. ఈ ప్రాంతంలో బిటిపిఎస్, సింగరేణి, ఇసుక రీచ్లు ఉండి కోట్లాది రూపాయల సి ఎస్ ఆర్ నిధులు, డిఎంఎఫ్ నిధులు వస్తున్నాయని అన్నారు. ఈ రోడ్డు అభివృద్ధి పట్ల ఈ ప్రాంత అభివృద్ధి పట్ల ఎందుకు ఇంత నిరక్ష ్యం ప్రదర్శిస్తున్నారని, ఈ నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. లైటింగ్ కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి స్తంబాలు వేసి, వైర్లు లాగి ఎందుకు వదిలేశారని, లైట్లు ఎందుకు ఏర్పాటు చేయలేదని, కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వేసింది కాంట్రాక్టర్ల కోసమా? ప్రజల కోసమా? అని ప్రశ్నించారు. ఈ సమస్యలను పరిష్కరించాలని అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కు, ఎమ్మెల్యేకు, సబ్ కలెక్టర్, కలెక్టర్ కు తదితరులకు వినతి పత్రాలు అందజేసి, వారి దృష్టికి తీసుకెళ్లాలని, అప్పటికీ సమస్య పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్. మధుసూదన్ రెడ్డి, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా), దుగ్యాల. సుధాకర్ (సిపిఐ), పున్నం. బిక్షపతి (బిజెపి), వై. పూర్ణచందర్ రావు (టిడిపి), రవి(న్యూడెమోక్రసీ), గుర్రం. శ్రీనివాస్, (బీసీ సంఘం నాయకులు), బోయిళ్ళ. వెంకటేశ్వర్లు (ఎమ్మార్పీఎస్), బత్తుల. వెంకటేశ్వర్లు, జె. సూర్యనారాయణ రావు, తురక. మధు తదితరులు పాల్గొన్నారు.




# వితరణ

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 19:**



లయన్స్ ఇంటర్నేషనల్ 320రీజియన్ సెవెన్ జోన్ 4 చైర్మన్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అశ్వాపురం లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమానికి తన వంతు సహాయంగా 50 కేజీల ఉప్మా రవ్వతో పాటు నిత్యావసర సరుకులు వితరణగా లయన్స్ క్లబ్ అశ్వాపురం ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణచంద్రరావు మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, మణుగూరు లయన్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ ఆడపాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రోడ్లకు మరమ్మతులు నిర్వహించాలి

## - మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 19:**

అన్ని రోడ్ల కు వెంటనే మారమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం మణుగూరు మండల పరిషత్ కార్యాలయం కు ర్యాలీగా వచ్చి, నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడీ వో కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుర్రినాగేశ్వరావు గారు మాట్లాడుతూ గుంతలు పడ్డ రోడ్లు బాగు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ మండల పరిషత్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. గత మూడు నెలల కాలం నుంచి భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా గుంతలమయమైన రోడ్లను బాగు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పాడైన రోడ్లు బాగు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. మణుగూరు నుంచి ఎటురునాగారం వెళ్లే రహదారి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే రోడ్డు మరమ్మతులు నిర్వహించాలని కోరారు. అధిక లోడుతో లారీలు ఇసుక రవాణా చేస్తున్నదున రహదారులు పాడైపోయి, ప్రమాదాలకు నిలయంగా మారాయని అన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో పాడైపోయిన సిసి రోడ్లకు మరమ్మతులు చేయాలని, సైడ్ డ్రైనేజీలను నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టం రాంబాబు, యూసఫ్, బీసీసెల్ మండల అధ్యక్షులు అక్కి నరసింహారావు, జావిద్ పాషా, మేకల రవి, మడి వీరన్న బాబు, కలగూర శంకర్, ఖమ్మంపాటి శ్రీను, మండారి సతీష్, పప్పుల ప్రసాద్, గువ్వ రాంబాబు, బుద్దుల ప్రసాద్,కట్ట రాజ్ కుమార్, కేత అప్పాజీ,ఎగ్గడి నరసింహారావు, కొంద్రు మల్లేష్,రేగులగడ్డ సుజాత,మడి స్వరూప, మాజీ ఎంపీటీసీ సభ్యులు బాబురావు, కాటబోయిన సుజాత, మాజీ సర్పంచులు కారం ముత్తయ్య, కొమరం జంపేశ్వరి, కాయం తిరుపతమ్మ, బుగ్గ రజిత,ఓబి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మధుకుమార్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయురాలు ఇందిరా గాంధీ

## - మణుగూరులో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 19:**

ఇల్లు లేని నిరుపేదలకు పక్క ఇల్లు కట్టించిన మహనీయురాలు ఇందిరా గాంధీ అని, ఎన్నో సంచలనమైన నిర్ణయాలు తీసుకొని మన దేశ ప్రగతికి తోడ్పడిన భారతదేశ తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ మరువలేని సేవలు భారత దేశానికి అందించారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లడారు. దేశానికి చేసినటువంటి సేవలను గుర్తు చేస్తూ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ ఎన్నో సేవలు అందించారు. తన పాలన సమయంలో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా ప్రధాని హోదాలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోని ముందుకు నడిచారన్నారు. భారతదేశ చరిత్ర ఎన్నటికీ మర్చిపోలేని వ్యక్తుల్లో ఆమె ఒకరు. దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, అలాంటి గొప్ప నాయకురాలని దేశం మొత్తం గుర్తుంచుకోవాల్సిన రోజు ఇది అన్నారు. తొలుత ఆయన ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు రాజు , ఐ ఎన్ టి యు సి సెంట్రల్ బ్రాంచ్ సెక్రటరీ సామ శ్రీనివాస్ రెడ్డి , మండల ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ కార్మిక సంక్షేమానికి అలుపెరుగని పోరాటం

## - కార్మిక సంఘం 1535 నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 19:**

విద్యుత్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 అలుపెరుగని పోరాటం చేస్తుందని ఆ యూనియన్ బిటిపిఎస్ రీజియన్ నాయకులు అన్నారు. మణుగూరు లోని బీటీపీఎస్ లో పనిచేస్తున్న పలువురు కార్మికులు కర్మగారం లో బుధవారం కార్మిక సంఘం 1535 లో చేరారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్ యూనియన్ స్టేట్ కమిటీ సభ్యులు ఏ. వెంకటేశ్వర్లు, సిద్దుల హుస్సేన్, బి.జార్జ్ లు ప్రసంగించారు. కారుణ్య నియామకాల కోటాలో నియమితులైన కార్మికులకు డిప్లమా,బిటెక్ విద్యార్హతలు ఉంటే వారినీ సబ్ ఇంజనీర్లు గా కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక సమస్యలపై మాట్లాడుతూ కర్మాగారంలో కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల పని ఒత్తిడి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కర్మాగారానికి సాంక్షన్ పోస్టులు ఇచ్చి కార్మికులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్.వెంకటేశ్వర్లు, కె. వీరబాబు, బి.నరసింహారావు, జి. రవికుమార్, బి. చిన్న రాజు, జి.సత్యనారాయణ, ఎన్. మల్లన్న, కే.రంగారావు, జి. దుర్గాప్రసాద్,డి.తేజ, ఈ. సుమంత్, బి. భరత్,ఎన్. యోగేష్ తదితరులు పాల్గొన్నరు.

# అటవీ ప్రాంతాన్ని సందర్శించిన డీఎఫ్ఓ క్రిష్టా గౌడ్



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 19:**

జూలూరుపాడు అటవీ రేంజ్ రాజారావుపేట సెక్షన్ పరిధిలోని రాజారావుపేట, వినోబానగర్ బీట్ అటవీ ప్రాంతాలను జిల్లా అటవీశాఖ అధికారి క్రిష్టా గౌడ్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కోటేశ్వరరావు బుధవారం సందర్శించారు. రాజారావుపేట బీట్ అటవీ ప్రాంతంలో గత ఏడాది ప్లాంటేషన్, వినోబానగర్ బీట్ ప్రాంతంలో రెండేళ్ల క్రితం నాటి ప్లాంటేషన్లను తిరిగి పరిశీలించారు. అనంతరం రాజారావుపేట బీట్ సహజ అటవీ ప్రాంతాన్ని కూడా సందర్శించి, ఆ అటవీ ప్రాంత అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంత రక్షణ, అభివృద్ధికి ఉద్యోగులు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు, సెక్షన్ ఆఫీసర్ మల్లయ్య, బీట్ ఆఫీసర్లు రేఖ, రహీం, కిషన్, వెంకటేశ్వర్లు, శ్రావణ్ ఉన్నారు.

## బస్సు జాత విజయవంతానికి ఏర్పాట్లు

ఇల్లందు అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త :

డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ వందేళ్ళ ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభ విజయవంతానికి పార్టీ తరఫున రాష్ట్రంలో మూడు బస్సు జాతాలను ప్రారంభించామని, ఇల్లందు మండలంలో శుక్రవారం 21వ తారీకు సాయంత్రం మూడు గంటలకు రాజీవ్ నగర్ తండాకు చేరుకుంటుందని, దాని విజయవంతానికి ఏర్పాట్లు చేస్తున్నామని భద్రాది కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా అన్నారు. బుధవారం విట్టల్ రావు భవనం నందు జరిగిన ఇల్లందు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26న జరిగే సిపిఐ ముగింపు సభకు ఇల్లందు నియోజకవర్గ నుండి 30 వేలకు పైగా జనాభాను తరలించాలని, పార్టీ అభిమానులు,సిపిఐ కార్యకర్తలు నుండి విరాళాలను సేకరించాలన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ముఖ్యమైన ప్రాంతాలలో సిపిఐ వందేళ్ళ ఉత్సవాలకు సంబంధించిన వాల్ రైటింగ్స్ రాయించాలని సూచించారు. ప్రతి ఒక్క నాయకుడు సిపిఐ సానుభూతిపరులు, అభిమానులు డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు హాజరయ్యే ఏర్పాట్లను



సమకూర్చుకోవాలని తెలియజేశారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్టమొదట పోరాటం చేసింది సిపిఐ మాత్రమేనని, నాటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వంతో కలిసి ఉన్న నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామచంద్రనాయక్ , ఇల్లందు మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ,బాస శ్రీనివాసరావు, ఇల్లందు ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, సిపిఐ నాయకులు ఉడత ఐలయ్య, బొల్లి కొమరయ్య, కుమ్మరి రవీందర్,ఎస్ కే వలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంధీరా గాంధీ జయంతి వేడుకలు

ఇల్లందు, నవంబర్ 19, ప్రభాతవార్త:

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి 108వ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కూరగాయల మార్కెట్ వద్ద గల పార్టీ కార్యాలయం, కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలోని రాంరెడ్డి వెంకట్ రెడ్డి స్వగృహంలో ఇందిరాగాంధీ చిత్రపటాలకు, జగదాంబ సెంటర్, గోవింద్ సెంటర్ లోని ఇందిరాగాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంధీరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి కోసం నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. గరీబ్ హటావో అనే నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు ఎంత గానో కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల దీవెనలతో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఆర్హులైన వారందరికి రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లను ఇస్తు ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ, మండల, కామేపల్లి మండల అధ్యక్షులు దొడ్డ



డానియల్, పులి సైదులు, గింజల నర్సీ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మాజీ మున్సిపల్ చైర్మన్లు యదలపల్లి అనసూయ, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు పూనెం సురేందర్, బండి ఆనంద్, ఈసం లక్ష్మణ్, తాటి భిక్షం, మూతి కృష్ణ, పొటు రవి, ఎట్టి హరికృష్ణ, బొల్లి రాజు, వసంతరావు, మాళోత్ బావు సింగ్, పూనెం మధు, ధనసరి రాజు, కల్తి పద్మ, పాయం స్వాతి, పాయం లలిత, దనసరి స్రవంతి, బానోత్ శారద, మడుగు వెంకటలక్షి ్మ, గాలిపల్లి స్వరూప, మోకాళ్ళ వెంకటమ్మ, కొక్కు నాగేశ్వరరావు, సుదర్శన్ కోరి, నాయకులు పాల్గొన్నారు.

## సత్యనారాయణపురంలో నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

ఇల్లందు అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త:

సత్యనారాయణపురం గ్రామంలో గల హజరత్ నాగుల్ మీరా మోలా చాన్ దర్గా వద్ద 23వ ఉర్సు ఉత్సవాలను ఈ నెల 19, 20 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. మతసామరస్యానికి ప్రతీకగా జరగనున్న ఈ ఉత్సవాల్లో కుల, మత భేదాలు లేకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.




కమిటీ సభ్యుల వివరాల ప్రకారం, నవంబర్ 19 సాయంత్రం 5 గంటలకు నెంబర్ 2 బస్తీలో గల హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ నుంచి చాదర్ తీసుకురావడం జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సందడి కార్యక్రమం నిర్వహించనున్నారు. తదుపరి రోజు నవంబర్ 20 ఉదయం



8 గంటలకు హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ నుంచి జులూస్ బయలుదేరుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు దావతే హజరత్, సాయంత్రం 6 గంటలకు సలామీ, రాత్రి 7 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం జరగనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ఉమా గణపతి శివాలయంలో దీపోత్సవ మహోత్సవం

ఇల్లందు, నవంబర్ 19, ప్రభాతవార్త:

భక్తి సందోహాలుఇల్లందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కార్తీక మాస శివరాత్రి సందర్భంగా శ్రీ ఉమా గణపతి శివాలయ మందిరం భక్తి, దీపాల వెలుగులతో ప్రకాశించాడు. ఆకాశదీపం వెలిగించడంతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు, పంచామృత అభిషేకం, ఆ తరువాత పూలాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వస్తిక్, ఓంకారం, శివలింగం రూపంలో వెలిగించిన దీపాలు, భక్తులు స్వయంగా వెలిగించిన శివలింగం, ఓం నమశ్శివాయ దీపరూపాలు భక్తి వాతావరణాన్ని ఇంకా అలంకరించాయి .వాసవి క్లబ్ వారిచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లక్కీడిప్‌లో విజేతలైన దంపతులకు స్వామివారి పూజలో ఉపయోగించిన పవిత్రమైన పట్టు



# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రోడ్లను అభివృద్ధి చేయాలి

ఇల్లందు అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో గంతల మయంగా మారిన రోడ్లను అభివృద్ధి చేయాలని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్ లు డిమాండ్ చేశారు. బుధవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ప్రభుత్వం ప్రజల కోసమే ఉందని, జిల్లాలో డిఎంఎఫ్టి నిధులను ఉపయోగించి రోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు. రోడ్లు గుంతల మయంగా ఉండడం వలన ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాలకులకు రోడ్లపై ఉన్న గుంతలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్ రంగనాథ్, అబ్దుల్ నబీ, చీమల సత్యనారాయణ, కడకంచి పద్మ, నారపాక వసంతరావు, ఎర్రబెల్లి కృష్ణయ్య, లలిత్ పాసి, మధార్ బీ, కడకంచి వీరస్వామి, అరికపల్లి రవి గౌడ్, పాలడుగు రాజశేఖర్, బీబీ, బాబా, నూర్జహాన్, నరేష్, ఇమ్రాన్, బజారు సత్యనారాయణ, వంగా సునీల్, శ్రీకాంత్, కాసర్ల హరికృష్ణ, సర్దార్, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, ఖాజా, సతీష్, అజయ్, శ్రీను, చంటి, మునగంటి శివ, ముత్తయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మాకు సన్మానం

ఇల్లందు అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త:



ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో గత రెండున్నర సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్న డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మాను బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్‌చార్జ్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ ధ్యేయంగా వైద్య సేవలను అందిస్తున్న యువ వైద్యురాలిని అభినందిస్తూ, ఇటీవలి కాలంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం గర్వకారణమన్నారు. సేవాభావంతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరెన్నో సేవలను పేద ప్రజలకు అందిస్తారన్న నమ్మకం వ్యక్తం చేశారు.అనంతరం డాక్టర్ సాయి చరిష్మాకు మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాలపై సిపిఎం నిరసన

**దమ్మపేట రూరల్ నవంబర్ 19 (ప్రభాతవార్త) :**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26న నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు పుల్లయ్య అన్నారు. బుధవారం మండలపల్లి సుందరయ్య భవన్ లో పిల్లి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 26వ తేదీన సిపిఎం దేశవ్యాప్త



పిలుపుమేరకు మండల నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. అమెరికాతో ఆ దేశ పత్తి ని దిగుమతి చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకొని ఇక్కడ రైతులను మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలైన సిసిఐ ద్వారా కొత్త నిబంధనలను పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పుల్లయ్య మండిపడ్డారు. మొక్కజొన్న, పాల ఉత్పత్తులు ,సోయాబీన్ లాంటివి ఇండియాలో అమ్ముకునేందుకు తలుపులు తెరుస్తున్నారని, వ్యవసాయ కూలీలకు గ్రామీణ ఉపాధి ద్వారా పని కల్పించకుండా మోడీ సర్కార్ కార్మికుల పొట్ట కొడుతుందన్నారు. కేవైసీ డిజిటలైజేషన్ పేరుతో దేశంలో లక్షల మంది కూలీలను తొలగించి వారి పొట్ట కొట్టిందన్నారు. గ్రామస్థాయిలో వ్యవసాయ కూలీలను ఐక్యం చేసి కార్మికుల పోరాటం ద్వారా చట్టాలను సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మీనారాయణ, కేశవరావు, కేశవులు, శేషుబాబు, పాషా ,కొప్పుల శ్రీను ,మురహరి రఘు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి కోత యంత్రాలతో... ఖర్చుల మోత

**దమ్మ పేట రూరల్ నవంబర్ 19 (ప్రభాతవార్త) :**
వరి కోత యంత్రాల అద్దెతో అన్నదాతలకు ఖర్చులు మోత తప్పడం లేదు. దుక్కి మొదలుకొని పంట విక్రయం వరకు అన్నదాతలకు వ్యయం భారీగా పెరిగింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో వరి సాగు ఎక్కువగా సాగు చేస్తారు.సుమారు 11వేల ఎకరాల్లో వరి పండించారు. ఈ సంవత్సరం భారీ వర్షాలు రైతులను కుదేలు చేశాయి. భారీ వర్షాలతో వరి కోతలు లేటుగా మొదలయ్యాయి. దీనితో వరి పంటలు మొత్తం ఒకేసారి కోతకు రావడంతో అన్నదాతలు వరి కోత యంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఎక్కువమంది రైతులు యంత్రాలను ఉపయోగిస్తున్నాడంతో వాటి డిమాండ్ బాగా పెరిగింది. గత సంవత్సరం యంత్రాలకు రూ :1800 నుండి 2500 వరకు చెల్లిస్తే ఈ సంవత్సరం గంటకు రూ : 3200, నుంచి 3500 వరకు అద్దె వసూలు చేస్తున్నారు. భారీ వర్షాలతో పొలాల్లో నీరు నిలిచి వరి కోతలకు అంతరాయంగా మారింది. దీనితో ప్రత్యామ్నయం లేక రైతులు యంత్రాల వాడకం తప్పనిసరి అయింది. వర్షాలు తగ్గి ఒకేసారి వరి కోతలు ముమ్మరం కావడంతో రైతులకు వరి కోత యంత్రాలు దొరకక అధిక మొత్తంలో నగదు చెల్లించిన పరిస్థితి ఏర్పడింది. దుక్కి దున్నిన నాటినుండి వరికోసి విక్రయం చేసేంతవరకు రైతుకు అధిక ఖర్చులు తప్పడం లేదు.పరిస్థితుల దృష్ట్యా అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.వల్లభనేని వెంకటేశ్వరరావు రైతు ముష్టిబండ కోతలన్నీ ఒకేసారి ప్రారంభం కావడంతో యంత్రాల కొరత ఏర్పడిందని, దీనితో యంత్రాలకు డిమాండ్ పెరిగి అధిక మొత్తంలో నగదు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గతంలో ఎకరాకు రూ : 1800 వరకు చెల్లించే వారమని ఈ సంవత్సరం అధిక వర్షాలతో వరి కోతలు లేటుగా ప్రారంభమయ్యి యంత్రాలు డిమాండ్ అమాంతం పెరిగిందన్నారు. రూ : 3200, నుండి రూ : 3,500 వరకు నగదు చెల్లించాల్సి పరిస్థితి ఏర్పడిందన్నారు. వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ముష్టిబండ రైతు వల్లభనేని వెంకటేశ్వరరావు కోరారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

### దెబ్బతిన్న రహదారులను మరమ్మత్తులు చేయాలని డిమాండ్

**దమ్మపేట, నవంబర్ 19 (ప్రభాతవార్త):**
బిఆర్ఎస్ పార్టీ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపు మేరకు, అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలతో మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వానికి



వ్యతిరేకంగా నినాదాలతో నిరసన తెలియజేసి ఎంపీడీఓ కి వినతిపత్రం అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో దొడ్డా రమేష్ మాట్లాడుతూ మండలంలో గుంతలు పడ్డ రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు 70శాతం పూర్తయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు దాటినా వాటిని పట్టించుకోకవడం లేదని వెంటనే ఆ పనులను పూర్తి చెయ్యాలని, అన్ని గ్రామ పంచాయతీలలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటన్నిటినీ పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన ఏసు బాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, రావుల శ్రీనివాసరావు, మహేష్, కాసిని శ్రీను, తాళ్ల వెంకటేశ్వర్రావు, మండల నాయకులు సోడెం గంగరాజు, కుకలకుంట రవి, అబ్దుల్ జిన్న పాల్గొన్నారు.

## పేట హైస్కూల్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డిఆర్‌డిఓ రవి

**అశ్వారావుపేట టౌన్, నవంబర్ 19 (ప్రభాతవార్త):**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి ఎన్ రవి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో పాఠశాలలోని క్లీన్ స్కూల్ 5.0 కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇనఫర్మేషన్



టెక్నాలజీ, బ్యూటీషియన్ ల్యాబ్, గ్రాంథాలయాలను పరిశీలించారు. మధ్యాహ్నభోజన వంటశాలను పరిశీలించి వంటవారికి సూచనలు చేశారు. అనంతరం 9, 10వతరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం అనేక సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తుందని గైర్హాజరు కాకుండా ప్రతీరోజు పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు బోధించిన అంశాలను పాటించి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలను వేసుకోవాలని అన్నారు. చక్కని ప్రతిభకనబర్చిన విద్యార్థిని కందుకూరి గీతికాంజనికి బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, ఉపాధిహామీ పథక అధికారి రామచంద్రరావు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా జయంతి వేడుక

**అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 19 (ప్రభాతవార్త):**
మండల కేంద్రం అశ్వారావుపేటలో దేశ తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇందిరాగాంధీ దేశ తొలి మహిళ ప్రధానిగా, కేంద్ర మంత్రిగా, పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకురాలుగా అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా భారత దేశ ప్రజలకు అనేక సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, రాంబాబు, సత్యనారాయణ, రవి, నండ్ర రమేష్, ప్రమోద్, సుబ్బారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.






## గుంతలను పూడ్చి ప్రజల ప్రాణాలు కాపాడండి

### బిఆర్ఎస్ పార్టీ డిమాండ్

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 19 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే గుంతలను పూడ్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న బాబు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అశ్వారావుపేట స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నుండి బైక్ ర్యాలీగా వెళ్లి ప్రమాదకర గుంతలను పూడ్చాలని



కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అనేక రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారాయని తక్షణమే గుంతలను పూడ్చాలని లేని పక్షంలో మరింత ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు, మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలతో "గుంతలను పూడ్చండి ప్రజల ప్రాణాల్ని కాపాడండి" అంటూ నినాదంతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలను పట్టించుకోవట్లేదని రహదారులను వదిలేసారని సమస్యలను గాలికి వదిలేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైందని పేర్కొన్నారు. ఇక్కనైనా ప్రభుత్వం సమస్యను గుర్తించి ప్రజల ప్రాణాలను ప్రమాదాల బారి నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం


**దమ్మపేట రూరల్ నవంబర్ 19 (ప్రభాతవార్త) :**
మండల కేంద్రంలోని అయ్యప్ప మాలదారులకు అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కె.వి సత్యనారాయణ, రాధ, అత్తిలి శ్రీనివాసరావు, నాగమణి దంపతులు ఘనంగా నిర్వహించారు.అన్న ప్రసాదాన్ని ఆరగించిన అయ్యప్ప స్వాములు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం దంపతులు, సెక్రెటరీ మోహన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# తప్పక పోటీలో ఉంటామంటున్న తాజా మాజీ సర్పంచులు

.ఏన్కూరు, నవంబర్ 19, ప్రభాత వార్త

తాజా మాజీ సర్పంచులు గ్రామంలో సర్పంచ్ గిరి చేసి అప్పులు పాలయ్యామంటూనే తి రిగి మళ్లీ సర్పంచ్ పదవి చేపట్టడానికి..తమదైన శైలి లో రాజకీయాలను ప్రారంభిం చారు.ప్రధానంగా రిజర్వేషన్ తమకు అనుకూలంగా వచ్చిన ఇదే పరిస్థితి నెలకొంది. ఈసారి కూడా తిరిగి అదే సర్పంచ్ పదవిని చేపట్టడానికి ప్లాన్ వేస్తున్నారు. .రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన గ్రామాలలో మాజీ సర్పంచులు బరిలో నిలబడడా నికి సిద్ధం అవుతుండగా..అదే గ్రామాలలో గతంలో ఓడిన అభ్యర్థుల సైతం నిలబడ డానికి రెడీగా ఉన్నారు. చివరిసారి పోటీ చేసినప్పుడు తాము ఓటమికి గురయ్యామ ని ఈసారి ఎలాగైనా అవకాశం కల్పించాలని..తమదైన శైలిలో గ్రామ ప్రజలను కలు సుకుంటూ అభ్యర్థన చేసుకుంటున్నారు. గతంలో ఓడినా కూడా నేను మీ అందరిలో నే ఉన్నానంటూ..ఇప్పుడు ఒక్కసారి అవకాశం ఇస్తే సైతం ఇదే తరహాలో అందరికీ అందుబాటులో ఉంటానంటూ..గ్రామస్థాయిలో రాజకీయాలను ప్రారంభించారు. . .గతంలో ఓడిన అభ్యర్థుల సైతం బరిలో నిలుచో వడానికి సిద్ధంగా ఉండగా.. ఈసారి కొత్త అభ్యర్థుల సైతం బరిలో నిలవడానికి



సిద్ధం గా ఉన్నారు.గతంలో ఉన్నవారికి అవకాశాలు ఇచ్చారని..ఈసారి నూతనంగా పద వి చేపట్టడానికి తమకు అవకాశం కల్పించాలని కొత్త అభ్యర్థుల సైతం బరిలో దిగు తున్నారు. దీంట్లో భాగంగా..అటు గ్రామంలో యువతను.. మహిళలను..రైతులను వి డివిడిగా కలుస్తూ ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. చాలామంది సామాజిక వర్గం లేదా..లింగ రిజర్వేషన్ ఆధారముగా వచ్చిన అవకాశం జీవితంలో అరుదుగా వస్తుం దని భావిస్తున్నారు. ఇప్పుడు అవకాశం వచ్చింది..తప్పక ప్రయత్నిం చాలి అన్న ఉద్దే శంతో ఉన్నారు.కొత్త అభ్యర్థులు ప్రజల్లో తమ వ్యక్తిగత ప్రతిష్ట..సేవా కార్యక్ర మాలు.. స్థానిక సంస్థల పరిష్కారంపై వాగ్దానం చేస్తున్నారు.రాజకీయ బలం కాపాడుకోవడానికి.. మొత్తానికి ఇటు తాజా మాజీ సర్పంచులు.. గతంలో ఓడిన అభ్యర్థుల సైతం ప్రధాన ముగా రానున్న ఎన్నికలలో తమ రాజకీయ బలం కాపాడుకోవడానికి పూర్తి స్థాయి లో సన్నద్ధమవు తున్నారు. ప్రజాప్రతినిధులకు కొనసాగడం ద్వారా..గ్రామస్థాయి ప్రభావము..రాజకీయ బలం కాపాడుకోవాలని భావిస్తున్నారు.గతంలో ఓడిపోయి ఈసారి కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వమని..కోరుతున్న వారు..గత ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయినవారు..ఈసారి కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరు తున్నారు. కొందరు ఓటమి అనుభవం ఉ న్నప్పటికీ మళ్లీ ప్రయత్నించే ఉద్దేశంతో ఉన్నారు. ప్రస్తుత రాజకీయాలు ఎలా నడుస్తున్నా కూడా తమకు వ్యక్తిగత గౌరవం సై తం చాలా ముఖ్యం అనుకుని నాయకులు గ్రామస్థాయిలో ఏ మాత్రం వెనక్కి తగ్గడ ము లేదు.ఖర్చుకు వెనకాడకుండా ఈ ఎన్నికలలో ఎలాగైనా విజయం సాధిం చాలనే దృఢమైన సంకల్పంతో..బరిలోకి దిగుతున్నారు. గత ఎన్నికలలో తమకు వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తులను..గ్రూపులను దృష్టిలో ఉంచుకొని ఈసారి మాత్రం అనుకూలంగా మలుచుకు నేందుకు రకరకాల ఎత్తులు కూడ గడుతున్నారు.




## శ్రీను కుటుంబానికి ఆర్థిక సాయం

కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:



పింజరమడుగు గ్రామానికి చెందిన మార్కపుడి శ్రీను అనారో గ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతూ మృతి చెందాడు.శ్రీను మృతదేహంపై డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దేగల రాం బాబు పూలమాల వేసి నివాళులర్పించా రు.శ్రీను మృతి తీరని లోటు అని పేర్కొన్నా రు.బాధిత కుటుంబాన్ని పరామర్శించా రు.నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీను అంత్యక్రియల నిమిత్త వారి కుటుంబ సభ్యులకు దేగల రాంబాబు తన వంతు గా రూ.2500 ఆర్థిక సాయం అందజేశా రు.ఈ కార్యక్రమంలో సతీష్,తగరం కొండల్,కాలనీవాసులు,గ్రామస్తులు డివైఎఫ్ఐ శ్రేణులు తదితరులు పాల్గొ న్నారు.

## పాత లింగాల చెరువును పరిశీలించిమత్స్య శాఖ ఏడి

కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:



పాత లింగాల పెద్ద చెరువు ను ఖమ్మం మత్స్య శాఖ ఏడి జి. శివ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఇటీవల తుఫాన్,అకాల వర్షాలకు చెరువు కట్ట కృంగిపోయింది.దీంతో చెరువు పూర్తి స్థాయిలో దెబ్బతినకుండా ముందు జాగ్రత్త చర్యగా ఇరిగేషన్ అధి కారులు అలుగును తొలగించి చెరువు నీటిని బయటికి పంపించారు.దీంతో చేపల సొసైటీకి నష్టం వాటిల్లింది.ఈ నేపథ్యంలో ఏడి చెరువును సందర్శించా రు.ఈ సందర్భంగా మత్స్య సొసైటీ,సభ్యు ల బృందానికి జరిగిన నష్టం వివరాలను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఏడి శివప్రసాద్ కి వివ రించారు.నష్టపరిహారం అందించి సొసైటీ సభ్యులను ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు చొరవ తీసుకో వాలని,పెద్ద సైజు చేప పిల్లలను సొసైటీ కి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,మత్స్య సొసైటీ సభ్యులు,గ్రామస్తులు మధ్యాహ్నపు రమేష్,చామంతుల విశ్వనాథం,రాఘవులు,రమేష్,బూరుగు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరు వైకుంఠధామాలో అభివృద్ధి పనులు ప్రారంభం

ఏన్కూరు, నవంబర్ 19, ప్రభాతవార్త :

ప్రతి మనిషి..చేరే చివరిచోటు అందంగా..ఆహ్లాదకరంగా ఉండాలనే గొప్ప సంకల్పం..మండల పరిధిలోని కేసుపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి నారాయణ..బసవమ్మ మె మోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏన్కూరు వైకుంఠధామంలో చేప డుతున్న అభివృద్ధి పనులను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీ వో) భాగ్యశ్రీ చేతుల మీదుగా ప్రారంభించారు.వైకుంఠధామాలో నాలుగు ఎకరాల స్థ లం ఉన్నప్పటికీ దానిలో ముళ్లపొదలతో అధ్వానంగా ఉండటంతో ఈ విషయం తె లుసుకున్న కేసుపల్లి గ్రామానికి



చెందిన శెట్టిపల్లి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు ఖమ్మం జిల్లా గ్యాస్ట్రోఎంటరాలజీ ప్రముఖ వైద్యులు డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు.దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఏన్కూరు గ్రామస్తుల కోరిక మేరకు వైకుంఠధామంలో ముళ్ళ పొదల తొలగింపు..చె త్తాచెదారం..దానిలో ఎక్కడకక్కడ నీరు నిల్వ కుండా కాలువల తవ్వకం..మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా వైకుంఠధామం అభి వృద్ధికి సహకరిస్తున్న ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావుకు గ్రా మస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ సెక్రటరీ బజారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ,ట్రస్టు సభ్యులు కడియాల కోటేశ్వరరావు,ఏన్కూ రు గ్రామస్తులు కొవ్వూరి నాగేశ్వరరావు,మేడా ధర్మారావు,ముదిగొండ నాగేశ్వరరా వు,మాదినేని నరసింహారావు, దొంతబోయిన నాగేశ్వరరావు, పూదూరిగాంధీ, కోటేశ్వ రరావు,తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతికి మాజీ ప్రధాని ఇందిరా విధానాలే మూలం

కారేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త

దేశ ప్రగతికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అనుసరించిన విధానాలు ఆర్థికాభివృద్ధి, శాస్త్రీయ పరిశోధనల ఫలితాలే నేడు దేశ అభివృద్ధిలో కీలక స్థానం సంపాదించాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల అన్నారు. కారేపల్లి లో బుధవారం మాజీ ప్రధాని ఇందిర గాంధీ జయంతి వేడుకలు పోలగాని శ్రీనివాస్ శఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూఇందిరాగాంధీ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఫలితంగా బ్యాంకులను జాతీయం చేయడం, ప్రధాన అంశం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల,టౌన్ అధ్యక్షులు పోల గాని శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు అడ్డగొడ్డ ఐలయ్య, ఎం.డి అనీఫ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు



మేదర్ టోనీ బద్రు నాయక్ ఆదెర్ల రాములు, తాజుద్దీన్, బోళ్ల రమేష్, షేక్ రఫీ, సంగు నాగయ్య, సక్రు, యాకోబ్, జగన్నాథం, రవి,మంగయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అధికారుల నిరక్ష్యానికి నిదర్శనం

వైరా టౌన్ నవంబర్ 19 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని మిషన్ భగీరథ పైపులు గత కొంతకాలంగా లీకులు ద్వారా త్రాగునీరు వృధాగా పోతున్నా గాని పట్టించుకోని అధికారులు. వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రోడ్డు వెంబడి విపరీతంగా నీరు వృధాగా పోతుంది. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా గాని పట్టి పట్టినట్టు ఉండడం అధికారుల నిరక్ష్యానికి నిదర్శనం అని చెప్పవచ్చు. వైరా మండల పరిధిలోని



కొన్ని గ్రామాలకు త్రాగునీరు పైపులు ద్వారా వెళ్లడం తెలిసినదే. పైపులు కొన్నిచోట్ల లీకుల్ అవడం త్రాగునీరు వృధాగా పోవడం చాలా వరకు జరుగుచున్నది. కానీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వృధాగా పోతున్న నీరును చూస్తున్న ప్రజలు కొన్ని గ్రామాలకు నీరు లేక అల్లాడుతుంటే ఇక్కడ ఇంత నీరు వృధాగా పోతుంటే అధికారులకు ఇంత నిరక్ష ్యమ్లా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కోట్ల కోట్లు ఖర్చుపెట్టి నీటిని శుద్ధి చేసే విషయంలో గాని మరియు పైపులైన్ల కొరకు గాని, ఇందులో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు కాడ నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మంచినీరు అందించే క్రమంలో ఇంత ఖర్చు చేస్తుంటే సంబంధిత అధికారులు మాత్రం అంటి ముట్టినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి లీకేజీలను అరికట్టి గ్రామాలకు తాగునీటి సరఫరా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

కారేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త

సింగరేణి మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు బుధవారం ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల కేంద్రమైనకారేపల్లి శివాలయం వద్ద సైడ్ డ్రైనే ఏర్పాటు చేయాలని భీమవరపు శ్రీనివాసరావు పలువురు గ్రామస్తులు ఎంపీకి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్ సమక్షంలో ఎంపీ రఘురాంరెడ్డిని మండల కాంగ్రెస్ నేతలు శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల కాంగ్రెస్ నేతలు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయకుని కలిసి కారేపల్లి లో అంతర్గత రహదారులకు సీసీ రోడ్ల నిర్మాణానికి



రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి .మల్లెల నాగేశ్వరావు.గూగులోతు శ్రీను. నాయక్ గూగులోతు భీముడు.సొసైటీ డైరెక్టర్ హీరాలల్. తోగర శ్రీను మదబోయిన మలేష్. మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ భూమి యందు నిర్మాణాలు చేపట్టవద్దు

కారేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త

విశ్వనాథపల్లి గ్రామంలో గల దేవాదాయ శాఖ భూమియందు ఎలాంటి ఆక్రమణలు నిర్మాణాలు చేపట్టవద్దని దేవాదాయ శాఖ ఈవో వేణుగోపాలచార్యులు తెలిపారు. లింగంబంజర గ్రామములో లోని సర్వేనెం. 362/10 లో మూడు ఎకరాల 8 కుంటల భూమి శ్రీ రామలింగేశ్వర స్వామి పేరున పట్టా అయి ఉందన్నారు ఈ దేవస్థాన భూమియందు ఆక్రమణలు జరుపుట నిర్మాణములు చేయుట నిషిద్ధమని తెలిపారు.

# కోట్ల విలువైన భూమి పేదలకు ధారా దత్తం...

- మంత్రి పొంగులేటిచే త్వరలో ఇళ్ల స్థలాలు పట్టాలు...
- నియోజకవర్గ చరిత్రలో "రేజర్ల"
- రేజర్లలో భీమిరెడ్డి సుబ్బారెడ్డి "మార్క్"

**సత్తుపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త:**

సత్తుపల్లి టు విజయవాడ వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే రేజర్ల నడిబొడ్డున కోట్ల రూపాయల విలువ చేసే భూమి పేదల ఇళ్ల స్థలాల పేరుతో వారికి దక్కనుంది. నిరుపయోగంగా ఉన్న పాత ఎన్టీఆర్ కాలువ దాదాపు 20 ఎకరాల విస్తీర్ణాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి సూచనల మేరకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల సహాయ సహకారాలతో స్థానిక సింగరేణి వారి సౌజన్యంతో కాలువ మొత్తం పూడ్చివేశారు. ఏడాది నుంచి నిరుపయోగంగా ఉన్న దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో 8 1/2ఎకరాల విస్తీర్ణాన్ని నిరుపేదలైన కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో త్వరలో ఇళ్ల పట్టాలు కూడా పంపిణీ చేయటానికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి సిద్ధం చేస్తున్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు ఇచ్చే ఈ 8 1/2ఎకరాల విస్తీర్ణాన్ని ఇటీవల సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించి లేఅవుట్ కూడా పూర్తి చేయటం జరిగింది. కోట్ల రూపాయల విలువైన భూమి గ్రామ నడిబొడ్డున దాదాపు200పేద కుటుంబాలకు ఒకే ప్రదేశంలో ఇళ్ల పట్టాలు ఇవ్వటానికి సిద్ధం చేయటం బహుశా నియోజకవర్గ స్థాయిలో గతంలో ఎప్పుడు ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు ఇదే ప్రథమం కావడంతో నియోజకవర్గ చరిత్రలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు సుబ్బారెడ్డి మార్కు రేజర్లలో స్థిరస్థాయిగా నిలవనుంది. ఇదే ప్రదేశంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వంమంజూరు చేసి నియోజకవర్గంలోని ఓ మోడల్ ఇందిరమ్మ కాలనీగా నామకరణం చేసే ఏర్పాటులో ఉన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎంతో విలువైన ఈ భూమి ప్రధాన రహదారి పక్కనే ఇల్లు నిర్మాణాలకి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇస్తుండటంతో పేద కుటుంబాల కళ్ళలో ఆనంద భాష్పాలు వెళ్ళు విరుస్తున్నాయి. గ్రామంలో దాదాపు పది కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల సహాయ సహకారాలతో రేజర్లలో అన్ని వీధులలో సిసి రోడ్లు, తారు రోడ్లు ,డ్రైనేజీలు, నిర్మాణాలు పేదలకు దాదాపు 60 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగావేగవంతంగాలబ్దిదారులు నిర్మించుకుంటున్నారు. తదితర గ్రామంలో ఎన్నో అభివృద్ధి ,సంక్షేమ, కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించారు. గడచిన పది సంవత్సరాల నుంచి ఇళ్ల స్థలాలు గాని, ఇల్లు



గాని పేద కుటుంబాలకు ఇచ్చిన దాఖలాలు లేకపోవడంతో నేడు ఇందిరమ్మ పాలనలో పేదవాడి సొంతింటి కాల నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇచ్చి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున మంజూరు చేసి నేడు గ్రామాల్లో మంజూరైన ఇల్లు యుద్ధ ప్రాతిపదిక లబ్ధిదారులు స్వయంగా ఇల్లు నిర్మించుకుంటూ సంతోషాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా త్వరలో రేజర్లలో ఎంతో విలువైన భూమి దాదాపు 200 పేద కుటుంబాల వారికి ఇళ్ల స్థలాలు పట్టాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల సహకారంతో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా ఇంత పెద్ద ఎత్తున పంపిణీ చేయటం రాష్ట్రంలోనే ఇదే ప్రథమం కానుంది.

### - రేజర్లకు కొత్తగా 33/11 కెవి సబ్ స్టేషన్...

గ్రామంలో రైతులువ్యవసాయ అవసరాలకు, గృహ అవసరాలకు అధికంగా విద్యుత్ లోడు పడటంతో ఈ గ్రామంలో ప్రజల అవసరాల నిమిత్తం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద సూచనలతో 33 బై 11 కెవి సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ అధికారులు కొత్తగా మంజూరి చేశారు. ఇదే ప్రాంతంలో ఈ సబ్ స్టేషన్ ను ఒక ఎకరం స్థలంలో నిర్మించనుండటంతో అధిక లోడు బారి నుండి ప్రజలకు, రైతులకు విముక్తి కలగనుంది. అలాగే క్రిస్టియన్లకు రెండు ఎకరాల విస్తీర్ణంలో స్మశాన వాటిక కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక కాంగ్రెస్ నాయకుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. గ్రామంలో ప్రజల కు అవసరమైన పనులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ల , జిల్లా మంత్రులైన బట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావులసహాయ సహకారాలతో కోట్లాది రూపాయల విలువైన పనులు చేయటం జరిగిందని భీమిరెడ్డి సుబ్బారెడ్డి తెలిపారు.




## సత్తుపల్లిలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు....

**సత్తుపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త :**



భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.సత్తుపల్లి పట్టణం మున్సిపల్ ఆఫీస్ ఎదురుగ మెయిన్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన నాయకురాలు భారత తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని ఆమె దేశానికి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసిచైర్మన్ దోమ ఆనంద్ బాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజల రాణి, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,మాజీ కౌన్సిలర్స్ దూదిపాలరాంబాబు, కమల్ పాషా, ఐ.శ్రీను, పింగళి శామ్యూల్ ,మహిళా నాయకురాలు కుమారి, సరోజినీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సుభద్రమ్మకు నివాళులర్పించిన దయానంద్

**కల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త:** కల్లూరు పట్టణానికి చెందిన పసుమర్తి శ్రీనివాసరావు, పసుమర్తి రాంబాబు తల్లి సుభద్రమ్మ ఇటీవల మరణించగా బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమా ర్ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు,కల్లూరు పట్టణం, మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెరుకుపల్లి అడవుల్లో వన సమారాధన మహోత్సవం..

**సత్తుపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త:**

కార్తీక మాసం సందర్భంగా సత్తుపల్లి మండలం చెరుకుపల్లి అడవుల్లో మున్సిపల్ అధికారులు కార్మికులు బుధవారం మన సమారాధన మహోత్స వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణిలు హాజరై మున్సిపల్ అధికారులు కార్మికులను ఆప్యాయంగా పలకరించి వారితో సందడి చేసి వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, మేనేజర్ శ్రీనివాస్, గాది



చెన్నారావు, కమలపాషా, మున్సిపల్ ఉద్యోగులు కార్మికులు పలువురు హాజరైనవారిలో ఉన్నారు.



## జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరిని కలిసిన ఎమ్మెల్యే....

**సత్తుపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త:**

హైదరాబాద్ సెక్రటేరియట్ లో ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సంబంధించిన వివరాలను లికిత పూర్వకంగా అందజేయడం జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కి 30 కోట్ల నిధులు ఎస్ డి ఎఫ్ , ఈజీఎస్ కింద నిధులు మంజూరు చెయ్యాలని సంబంధిత పత్రాలు ఇన్చార్జ్ మంత్రి కి ఇవ్వటం జరిగింది. వెంటనే మంత్రి స్పందించి ఖమ్మం జిల్లా కలెక్టర్ కి సిఫార్సు చేసి శాంక్షన్ ఆర్డర్ ఇవ్వాలని చెప్పడంజరిగింది. సత్తుపల్లి నియోజకవర్గంలో నూతనంగానిర్మిస్తున్నటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు యజ్ఞనారాయణపురం నుంచి చెన్నూరు వరకు 7 కోట్ల 20 లక్షల రూపాయల నిధులు రోడ్డు మంజూరు కొరకు సాంక్షన్ చేయాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సిఫార్సు మేరకు తక్షణమే మంజూరు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరిజిల్లా కలెక్టర్ ను ఆదేశించడం జరిగింది.

## పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యలపై పరిష్కారం

**కల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ లో 19 బుధవారం ఉదయం 10 గంటల నుండి 1:00 గంట వరకు పెనుబల్లి సబ్స్టేషన్ పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ నందు విద్యుత్ వినియోగదారుల లాకర్ కోర్టు ఫోరం చైర్మన్ ఎన్ వి వేణుగోపాల వారి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెనుబల్లి, కల్లూరు మండల విద్యుత్ వినియోగదారులు పాల్గొని వారి సమస్యలను ఫోరం చైర్మన్ కి వినతి పత్రాలు అందించినారు. మొత్తం 18 సమస్యలు చైర్మన్ కి తెలియజేశారు ఇందులో కొన్ని సమస్యలను అక్కడక్కడే హాజరైన విద్యుత్ అధికారులను అడిగి వెంటనే పరిష్కరించారు. తెలగారం గ్రామంలో ఇళ్లమీద నుంచి వెళ్తున్న 11 కెవి వైర్లు రోడ్డు పక్కకు మార్చాలని వినతిపత్రం ఇచ్చారు. పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామంలో విద్యుత్ మిడిల్ ఫ్లేస్ మరియు ఏలాడగా ఉండి లెన్సులు సరి చేయగలరని, మద్దినేని శ్రీనివాసరావు కల్లూరు తనకు కరెంటు బిల్లుని సరి చేయమని సమీక్షను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టెన్ నెంబర్ కె రమేష్, దేవేంద్ర , విద్యుత్ అధికారులు, డిఇ సత్తుపల్లి రాములు, ఎస్సై ఓ ఖమ్మం శ్రీధర్, ఏ డి ఈ,ఎన్ సతీష్ పెద్ద కోరుకొండి కల్లూరు పెనుబల్లి, లంకపల్లి సబ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందఘ్యనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

*నేలకొండపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త:*

భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ108 వ జయంతిని పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్డే కేకును కట్ చేసి



అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటంకు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వారు ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు వంగవీటి నాగేశ్వరావు, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, దోసపాటి చంద్రశేఖర్ ,జెర్రిపోతుల సత్యనారాయణ, రెడ్డిమల్ల బాబురెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, గూడవల్లి రామబ్రహ్మం, ఎస్కె. సుభాన్ మియా, రాయపూడి నారాయణరావు, మక్తాల రామకృష్ణ, కుక్కల నరేష్, అయితనబోయిన శ్రీనివాసరావు, మామిడి కృష్ణ, కొండ ఉపేందర్, చెరుకు రంగయ్య, గుడిపాటి ముక్కంటి, సీతారాంసింగ్, సామాల కోటేశ్వరరావు, కడియాల నరేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సమస్యలు పరిష్కరించండి

### అడిషనల్ కలెక్టర్ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయకులుపగిడికత్తుల రాందాస్ వినతి

*నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల రాందాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ నాయకుడు పగిడికత్తుల రాందాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఈసీజీ, ఎక్స్ రే, స్కానింగ్ వంటి సేవలు అందించాలని ఆయన చెప్పారు. ఇక్కడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రతి రోజు వెయ్యి మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందుతున్నయని ఆయన చెప్పారు. ఇక్కడ వైద్య సేవలు పొందుటకు గాను సూర్యాపేట జిల్లా పక్క మండలాల నుండి కూడా రోగులు ఇక్కడి హాస్పిటల్ కి వచ్చి మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారని ఆయన చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇక్కడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పీహెచ్ సి ఒకే చోట కలిసి ఉండడం వలన సిహెచ్ సి డాక్టర్స్ కి కూర్చోవడానికి కూడా సరిగ్గా రూమ్ వసతులు లేక నిల్చొని రోగులను పరీక్షలు చేయావలిసి వస్తుందని ఆయన చెప్పారు. సిహెచ్ సి నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ కలిసి ఉండడం వలన వైద్యులు సమయం పాటించకుండా డ్యూటీ కి హాజరైతున్నారని, దీని వలన రోగులకు ప్రసూతి మహిళలలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటూన్నారని ఆయన చెప్పారు. ఈరెండు కేంద్రాలను విడివిడిగా ఏర్పాటు చేసి ఈసీజీ, ఎక్స్ రే, స్కానింగ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయుకులు పగిడికత్తుల రామదాస్, నాయకులు నామాల ఆజాద్, చిర్రబ్నిక్ష, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్య ను పెంచాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ వెల్లడి**

**పి.హెచ్.సి ని చెరువుమాధారం తరలింపుకు చర్యలు**

**ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మింగా తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ**

*నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:*

ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్య ను పెంచాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ ను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనీఖీ చేశారు. హస్పిటల్ మొత్తం కలియ తిరిగారు. రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, కాన్పుల గది, ఆపరేషన్ లు చేసే గదులను ఆమె పరిశీలించారు. చెరువుమాధారం లోని పల్లె దవాఖానును పరిశీలించారు. పీ.హెచ్.సీ





ఏర్పాటుకు అవసరమైన చర్యలు గురించి ఆమె అధికారులతో చర్చించారు. అనంతరం సీహెచ్ సి వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ప్రభుత్వ హస్పిటల్ ప్రసవాల సంఖ్య ను పెంచేందుకు అవసరమైన సౌకర్యాలు గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. అందుకు అవసరమైన వాటిని వెంటనే అంచనాలు వేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆమె ఆదేశించారు. సీహెచ్ సి కి రోగుల సంఖ్య ఎక్కువైతున్నందున్న నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను చెరువుమాధారంకు తరలించాలని ఆమె ఆదేశించారు. చెరువుమాధారం పల్లె దవాఖానా లో ఏర్పాటు చేయనున్న పీహెచ్ సికి కనీస సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని ఆమె చెప్పారు. ఈ నెలాఖారు లోపు పీహెచ్ సి ని చెరువుమాదారం గ్రామం కు పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. హస్పిటల్ లో సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వాటి కోసం అంచనాలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హస్పిటల్ ఆక్రమణ కు గురైందని విలువైన స్థలం ను స్వాధీనం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజకు స్థానిక సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ వినతి పత్రం అందించారు. తమకు పెండింగ్ వేతనాలు అందించాలని స్వీపర్లు వినతి పత్రం అందించారు. వివిధ సమస్యల పై స్థానిక కాంగ్రెస్ నాయుకురాలు మామిడి సుభద్ర వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పంచాయతీరాజ్ డీఈఈ వంశీ, ఏఈ ప్రసాద్. వైద్యాధికారులు డాక్టర్ మంగళ. డాక్టర్ కే.రాజేష్, డాక్టర్ ఆర్.శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## చేగొమ్మ సొసైటీ ఛైర్మన్ గా బడేటి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ

*కూసుమంచి, నవంబర్ 19 (ప్రభాతవార్త) :*

మండలంలోని చేగొమ్మ సొసైటీ(పీఏసీఎస్) ఛైర్మన్ గా బడేటి శ్రీనివాస్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఛైర్మన్ శ్రీనివాసరావుకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు,



రైతులు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సొసైటీని అత్యున్నతంగా రాణించేలా చర్యలు తీసుకుంటామని, రైతుల సమస్యలు సాధ్యమైనంతవరకు పరిష్కరించ ందుకు అధికారులతో సమన్వయం చేసుకుని అధిగమిస్తామని తెలిపారు.




## రామచంద్రు మరణం పార్టీకి తీరని లోటు.!

### కొండబాల కరుణాకర్ పాలేరు నియోజకవర్గ బాధ్యులు

*తిరుమలాయపాలెం, నవంబర్ 19(ప్రభాత వార్త)*

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి రామచంద్రు మరణం పార్టీకి తీరని లోటని పాలేరు నియోజకవర్గ బాధ్యులు కొండబాల కరుణాకర్ తెలిపారు.తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామ శాఖ



అధ్యక్షులు గొర్రెపాటి క్రిష్ణమోహన్ తండ్రి రామచంద్రు బుధవారం వయోభారంతో వారి స్వగృహంలో కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న కరుణాకర్ పార్టీ శ్రేణులతో కలిసి రామచంద్రు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుమారుడు కృష్ణ మోహన్ ను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలుగుదేశం ఆవిర్భావం నుండి క్రమశిక్షణ కలిగిన క్రియాశీలక కార్యకర్తగా పార్టీలో కొనసాగుతూ ఈ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు.ఆయన మృతి పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు నామా ప్రసాద్,ఉపాధ్యక్షులు కొలిశెట్టి భిక్షం,తెలుగు యువత నాయకులు మల్లెంపాటి లహరిన్,దాసరి జనార్ధన్,గొర్రెపాటి సైదులు,గ్రామ నాయకులు, తదితరులు పాల్లొన్నారు.

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం

*కూసుమంచి, నవంబర్ 19 (ప్రభాతవార్త) :*

కూసుమంచి గ్రామంలో బుధవారం అయ్యప్ప సాములు మాలధారణ చేశారు. మాలధారణ తొలి రోజు పురస్కరించుకుని వెంకట్ నారాయణ (అయ్యప్ప) గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుమంచి గ్రామంలో మంద నాగులు, విజయమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తులు భవాని స్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మంద నాగులు, విజయమ్మ, మంద మధు, స్వర్ణ, మంద జానకి రామ్, కన్నెసామి ప్రసన్న, మంద మోహన్ రావు, నళిని, చిన్న నవీన్, నరాటి వెంకన్న, రమేష్, వెంకటేష్, బెల్లంకొండ రనిల్, మమత, సరూప, ఉపేందర్, నరేష్, కిష్టాపురం గ్రామస్తులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ





**సీఎం రేవంత్ రెడ్డి**

**గ్రామీణ ప్రాంతాలలో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు 65 లక్షల చీరల పంపిణీ**

**మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాలలో 35 లక్షల చీరల పంపిణీ**

**ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేసిన సీఎం**

**ఖమ్మం, నవంబర్19, ప్రభాతవార్త:**

కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి వీడియో సమావేశం నిర్వహించగా, ఈ వీసీలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..భారతరత్న దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. మహిళలకు సోదరుడిగా పుట్టింటి నుంచి సారె అందిస్తున్నట్లు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామం నుంచి జిల్లా మహిళా సమాఖ్య వరకు ఎటువంటి డ్రెస్ కోడ్ లేని కారణంగా వారికి గుర్తింపు లేకుండా పోయిందని, గత ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రాధాన్యం కల్పించకపోవడం, వడ్డీ లేని రుణాల పంపిణీలో నిరక్ష్యం వహించారని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, మండల కేంద్రాలలో స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి చీరల పంపిణీ చేయాలని అన్నారు. మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి.. పేరుతో ఈ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు బస్సులకు యజమానులుగా చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యత కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. 554 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళా సంఘాలతో చేపట్టామని అన్నారు. పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్ వంటి అనేక ఆదాయ మార్గాలు మహిళలకు చేర్చాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. శిల్పారామం దగ్గర మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించేందుకు 150 షాపులను ఇందిరా మహిళా శక్తి బజారు పేరిట ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా విక్రయించేందుకు అమెజాన్ సంస్థతో చర్చలు జరుపుతున్నామని, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు గుర్తింపు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు పక్కా కార్యాచరణతో గ్రామీణ ప్రాంతాలలో చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. పారదర్శకంగా చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..


మహిళా సంఘాల సభ్యులకే కాకుండా రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీర పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అన్నారు. గత పాలకులు నిరక్ష్యం చేసిన వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం పున:రుద్ధరించిందని అన్నారు.గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క ) మాట్లాడుతూ..

దేశానికి ప్రధాన మంత్రిగా అద్భుతంగా పరిపాలించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె స్ఫూర్తితో మహిళలంతా ఎదగాలని ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, మున్సిపల్ కమీషనర్లు, ఏపీఎం లు, మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన చలి.. స్వెటర్లకు భలే గిరాకీ

**ఏన్కూరు, ప్రభాతవార్త**

రాష్ట్రంలో చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది. జిల్లాలో చలి మొదలైంది.ప్రజల గుండెల్లో గుబులు తలెత్తింది.పడిపోతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రులు చలి.. సూర్యుడు వచ్చాడంటే కాక..ర్నాష్ట్రలో కొద్ది రోజులుగా భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి.. వాతావరణము మార్పులు మూలంగా చలి తీవ్రత పెరగడంతో ప్రజలను చలి వణికిస్తుండడంతో ప్రజలు స్వె టర్లు కొనుగోలుకు ఆ సక్తి చూపడంతో వారికి భలే గిరాకి పెరిగింది.గత ఐదు రోజులుగా రాష్ట్రములో తీవ్రత పెరగడంతో ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. ఉదయం తొమ్మిది గంటల వరకు..చలి ఉండడంతో ప్రజలు ఇంటి నుండి బయటకు రావడానికి భయపడుతున్నారు.సాయంత్రము ఐదు గంటలకే చీకటి పడుతుండడం..చలి తీవ్రత అధికంగా ఉండడం..చలికి ప్రజలు గజగజ వణుకుతూ ఇబ్బందులు పడుతున్నారు.పిల్లలు.. వృద్ధులు బయటికిరావడానికి జంకుతున్నారు.గత నాలుగు..ఐదు రోజులుగా గ్రా మాలలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.చలి పులి వనికిస్తుంది.గత ఐ దు రోజుల నుంచి రాత్రిపూట తగ్గిన ఉష్ణోగ్రతలతో ప్రజలు గజగజలాడుతున్నారు. చలి కారణంగా వృద్ధులు..చిన్నారులు..మహిళలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.సా యంత్రం ఆరు గంటలకే



మంచు కురవడం ప్రారంభమవుతుంది.రాత్రి తొమ్మిది గం టలు దాటితే మంచు పెరగడంతో విపరీతమైన చలితో వణికి పోయే పరిస్థితి ఏర్పడుతుంది.చలి తగ్గే వరకు వెచ్చని అనుబంధం వెతుకులాట ప్రారంభమైంది.తీవ్ర మై న చలి పంజా నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు స్వెటర్లు.. దుప్పట్లను.. ఆశ్రయిస్తున్నారు.ఉపశమనం పొందేందుకు ఉన్ని దుస్తులను కొనుగోలు వైపు మొగ్గు చూపుతున్నారు.గ్రామాలలో చలి వనికిస్తుండడంతో వివిధ పనుల నిమిత్తం బయటకు వె ళ్లేవారు స్వెటర్లు.. మఫ్లర్లు.. జర్కిన్లు..వేసుకొని వెళ్తున్నారు.వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు వ్యాపారస్తులు స్వెటర్ల దుకాణాలను మండలంలో ప్రధాన రహదారుల ప క్కనే ఏర్పాటు చేశారు.చలి పెరగడంతో వివిధ రాష్ట్రాలకు చెందిన వారు నిర్వహిం చే దుకాణాలలో.. ధర తక్కువ..నాణ్యత ఎక్కువగా ఉండే వస్తువులు దొరుకుతున్నా యని..ఇవి అందంగా మన్నికగా..తక్కువధరలో ఉండటం కొనుగోలుదారులు కొంటు న్నారు.ఇక్కడ అన్ని వయస్సుల వారికి అనుగుణంగా స్వెటర్లు..జర్కిన్లు..మంకీ టో పీలు అందుబాటులో ఉన్నాయి.మండలంతో పాటు వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి వీటిని కొనుగోలు చేస్తున్నారు.సెటర్లు అమ్మేవారు..రెండు మూడు నెలలు మాత్రమే వ్యా పారం చేసుకుంటారు.200.. 800..రూపాయల నుండి..2500 రూపాయ ల వరకు వివిధ రకాల క్వాలిటీలో స్వెటర్లను.. బ్లాంకెట్లను.. మఫ్లర్లు.. మంకీ క్యాప్ త దితర వాటిని విక్రయిస్తున్నారు. మహిళలకు ప్రత్యేక స్వెటర్లు కూడా ఉన్నాయి.పిల్ల ల నుంచి పెద్దల వరకు వివిధ సైజుల్లో పలు డిజైన్లతో లభిస్తున్నాయి.బయట దుకా ణాలలో కన్నా తక్కువ ధరకు లభిస్తుండటంతో వినియోగదారులు ఎక్కువగా ఉన్ని దుస్తులు కొంటున్నారు.చలి తీవ్రతగా వణికిస్తుండడం దుకాణ దారులకు భలే గిరాకీ పెరిగిందని చెప్పవచ్చు.మండల కేంద్రంలో ఉన్ని దుస్తుల దుకాణాలు కొనుగోలుదా రులతో కిటకిటలాడుతున్నాయి.గ్రామీణ ప్రాంతాలలో రాకపోకలు సాగించే వారంద రినీ చలి భయపెడుతుంది.దీని నుండి రక్షణ పొందేందుకు ముఖ్యంగా తెల్లవారు జా మున పనిచేసే పాలవ్యాపారులు.. కూరగాయల వ్యాపారులు.. పేపర్ బాయ్స్ తదిత రులు ఉన్ని దుస్తులను కొనుగోలు చేస్తున్నారు.

## ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్య ను పెంచాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ**

**నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త**



ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్య ను పెంచాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ ను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. హస్పిటల్ మొత్తం కలియ తిరిగారు. రోగులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ల్యాబ్, కాన్పుల గది, ఆపరేషన్ లు చేసే గదులను ఆమె పరిశీలించారు. చెరువుమాధారం లోని పల్లె దవాఖానును పరిశీలించారు. పీ.హెచ్.సీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు గురించి ఆమె అధికారులతో చర్చించారు. అనంతరం సీహెచ్ సి వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ప్రభుత్వ హస్పిటల్ ప్రసవాల సంఖ్య ను పెంచేందుకు అవసరమైన సౌకర్యాలు గురించి ఆమె అడిగి తెలుసు కున్నారు. అందుకు అవసరమైన వాటిని వెంటనే అంచనాలు వేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆమె ఆదేశించారు. సీహెచ్ సి కి రోగుల సంఖ్య ఎక్కువైతున్నందున్న నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను చెరువుమాధారంకు తరలించాలని ఆమె ఆదేశించారు. చెరువుమాధారం పల్లె దవాఖానా లో ఏర్పాటు చేయనున్న పీహెచ్ సికి కనీస సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని ఆమె చెప్పారు. తమకు పెండింగ్ వేతనాలు అందించాలని స్వీపర్లు వినతి పత్రం అందించారు. వివిధ సమస్యల పై స్థానిక కాంగ్రెస్ నాయుకురాలు మామిడి సుభద్ర వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పంచాయతీరాజ్ డీఈఈ వంశీ, ఏఈ ప్రసాద్. వైద్యాధికారులు డాక్టర్ మంగళ. డాక్టర్ కే.రాజేష్, డాక్టర్ ఆర్.శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతిలో ఇందిరా గాంధీ సంతకం చెరగనిది

కామేపల్లి, నవంబర్ 19 (ప్రభాతవార్త): దేశ ప్రగతి, పేదల అభ్యున్నతిలో మాజీ దేశ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ సంతకం ఎన్నటికీ చెరగనిదని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి అన్నా రు. కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ భారత నారీ శక్తిని చాటి చెప్పిన గొప్ప నాయకత్వం, విప్లవాత్మక నిర్ణయాలతో



దేశాన్ని నడిపిన నిరత్వం ఇందిరాగాంధీ సొంతమన్నారు. సంక్షోభాలను సైతం సవా ల్గా స్వీకరించిన సంకల్పం భారత మహి ళా తొలి ప్రధాని, ఉక్కు మనిషి ఇందిరా గాంధీ ది అన్నారు. హరిత విప్లవంలోను ఇందిరా గాంధీ ఆదర్శవంతురాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్య క్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి, ఇల్లం దు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, కామేపల్లి సొసైటీ అధ్యక్షులుపుచ్చకాయల వీరభద్రం యాదవ్, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, దొడ్డిగర్ల సుందరం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, అజ్మీర రాందాస్ నాయక్, జరపల శ్రీహరి, చామంతుల విశ్వనాథం, మధ్యాహ్నపు రమేష్, కొర్ర రాములు, అజ్మీర అర్జున్, భూక్యా సీతారా ములు, బాబు, దొడ్డిగర్ల ప్రభుదాస్, ఎల్లమ ద్ది నరసింహారావు, దేవేండ్ల రామకృష్ణ, చల్ల మల్లయ్య, దేవేండ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కామేపల్లి, సాతానిగూడెం తదితర గ్రామాల్లో కూడా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

# ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి!!

నేలకొండపల్లి, నవంబర్ 19 (ప్రభాతవార్త): పీఆర్సీ నివేదిక, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్. రంజాన్ డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి సమీపంలోని బౌద్ధ క్షేత్రం వద్ద టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభ మండల అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన షేక్. రంజాన్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు విశిష్టమైన సేవలందించి రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులు దాచుకున్న నగదు చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే అప్పు చేసైనా ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల పాటు ఆలస్యంగా ఏర్పాటుచేసిన 8వ వేతన సంఘం నియామకం లోని నిబంధనలు




పీఆర్సీ, డిఏ పెంపుదల వర్తించకపోవడం పెన్షనర్ల పాలిట శాపంగా మారాయన్నారు. ఐటీ స్లాబులు సవరించాలని, టెట్ సమస్య పరిష్కారానికి విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23 సవరించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని!!ఆయన కోరారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు అసంబద్ధమైన రేషనలైజేషన్ వర్క్ ఎడ్జస్మెంట్!! జీవోలు, రివ్యూ మీటింగ్ లతో తరచుగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.!!విద్యారంగ అభివృద్ధి పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాలిట ఈ వైఖరి సరికాదన్నారు. ఈనెల 30 వ తేదీన కల్లూరులో జరిగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత స్థాయి కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మహాసభలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి!! టి. గురవయ్య ఏడాది కాలం పాటు సంఘం యొక్క కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం, సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు సురేష్, అరవింద్ కుమార్, కే పద్మ, మండల కమిటీ సభ్యులు నవాబ్ సాహెబ్, కోటేశ్వరరావు, ఉపేందర్, శ్రీనివాసరావు, వెంకటరమణ, కరుణశ్రీ, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైద్యశాలలో ఈసీజీ మిషన్ ఏర్పాటు చేయాలి

కామేపల్లి, నవంబర్ 19 (ప్రభాతవార్త): కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలు, రోగుల సౌకర్యార్థం ప్రభుత్వపరంగా ఈసీజీ మిషన్ ఏర్పాటు చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి కి మండల వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరి చందన, వైద్య సిబ్బంది కోరారు. బుధవా రం కామేపల్లి విచ్చేసిన సందర్భంగా వారిని కలిసి ఈ మేరకు లిఖితపూర్వకం గా విన్నవించారు. పిహెచ్సి ఆవరణంలో మీటింగ్ హాల్, ప్రహరీ గోడను మంజూరు చేసి నిర్మించాలని, ముఖద్వారం వద్ద గేట్ ఏర్పాటు చేయాలని, ఇంటర్నల్ సిసి రోడ్లు మంజూరు చేయాలని, వైద్యశాలలో అవస రమైన మెరుగైన సదుపాయాలను కల్పిం చాలని కోరారు. దీంతో వారు స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చే యడం జరుగుతుందని స్పష్టమైన హామీ ని ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసి సమస్యల పరిష్కారానికి విన్నవించిన వారిలో హెచ్ఇఒ కె. వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజ ర్ రాధాకృష్ణ, హెల్త్ అసిస్టెంట్



గోవింద తిరుమలయ్య, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ

కామేపల్లి, నవంబర్ 19 (ప్రభాతవార్త): ఇల్లందు నియోజకవర్గంలో జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తుం దని జనసేన పార్టీ ఇల్లందు నియోజకవ ర్గ నాయకులు ఆంగోత్ శ్రీను తెలిపారు. బుధవారం హైదరాబాదులో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ తో చర్చల్లో పాల్గొన్న అనంత రం శ్రీను మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేయటానికి నియోజకవర్గంలో కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయా లను ప్రజల్లో తీసుకెళ్తామని తెలిపారు. వివిధ పార్టీల గెలుపోటములు డిసైడ్ చేసేది యువత నని నియోజకవర్గంలో జనసేన పార్టీకి యువత బలమని నియో జకవర్గంలో, మండలాల్లో, గ్రామాలలో జనసేన పార్టీ పోటీలో ఉండిద్దని పార్టీని గెలిపించే దమ్ము యువతకు ఉందని ఇల్లందు నియోజకవర్గం గడ్డమీద జనసేన జెండా ఎగరేస్తామని తెలిపారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



వైరా టౌన్ నవంబర్ 19 (ప్రభాతవార్త): వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ నూకల శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా వేద పాఠశాల కు బియ్యం కూరగాయలను వేద పాఠశాల పిల్లలకు దుప్పట్లు నిరుపేదలకు 40 మందికి రగ్గుల పంపిణీ చేశారు. పుట్టినరోజు పురస్కరించుకొని నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతులను వేద పండితులు దుర్భాకుల కుమార్ శర్మ అవధాని ఆశీర్వదించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు ఈ సందర్భంగా వైరా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బొళ్ళ గంగారావు మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను అందిస్తూ అన్ని వర్గాల వారి ఆదరాభిమానాలు చూరకుంటున్నారని క్లబ్బు సభ్యుల పుట్టినరోజు పెళ్లిరోజు కార్యక్రమాల్లో సేవలందించటం పట్ల ఆయన ప్రశంసించారు. ఆదేవిధంగా ఎంతో మంది నిరుపేదలనువిద్యార్థులను లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు క్లబ్ సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, నూకల ప్రసాదరావు, అన్నపూర్ణ గజ్జల కృష్ణమూర్తి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాంబశివరావు మృతి తీరని లోటు



కామేపల్లి, నవంబర్ 19 (ప్రభాతవార్త): కామేపల్లికి చెందిన యువజన కాంగ్రెస్ఇల్లందు నియోజకవర్గ నాయకులు, ఆది వాసి సంఘం ఉద్యమ నేత, సీనియర్ జర్నలిస్ట్ ముక్తి సాంబశివరావు కుటుంబా న్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి బుధ వారం పరామర్శించారు. సాంబశివరావు గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. సాంబశివరా మృతి తీరని లోటని వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. సాంబశివరావు చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామనిఅన్నారు. బర్లగూడెం కు చెందిన కాంగ్రెస్ నాయకులు అంగోత్ సంతు నాయక్ దశ దిన కార్యంకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుం బ సభ్యులను పరామర్శించారు. తాళ్ళగూ డెం గ్రామం నుండి పొన్నెకల్లు గ్రామం వరకు నిర్మించనున్న రహదారి పైలాను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచన లు చేశారు. పొన్నెకల్లు గ్రామంలో అసం పూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేసిన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, కామేపల్లి మండల పా ర్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, సొ సైటి చైర్మెన్ పుచ్చకాయల వీరభద్రం, మా జీ ఏంపిటిసిలు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, దొడ్డిగర్ల సుందరం, మార్కెట్ కమిటి డైరెక్టర్ మాలోత్ బావు సింగ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ దమ్మాలపాటి సత్యనారయణ, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపుడి రాంబాబు, మాజీ ఎంపీపీ ఎం. సరిరాం నాయక్, ఈ ట్యూర్ మాజీ సర్పంచ్ కొడెం సులోచన, కాంగ్రెస్ నాయకులు అజ్మీర రాందాస్ నాయక్, కొర్ర రాములు, అజ్మీర పాపియా, భూక్యా సీతారాముల నాయక్, భూక్యా సుమన్ నాయక్, గండు సాగర్, అజ్మీర భాస్కర్, గుగులోత్ రాందాస్, లావుడియా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి

కల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లలను కల్లూరు మండల పరిధిలోని గ్రామాలలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ నందు చైర్మన్, భాగం నీరజ చౌదరి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ ఆదేశాలనుసారం పంపిణీ చేశారు. మండలంలోని మత్స్య సహకార సంఘాలకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో 5 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. పేరువంచ, పెద్ద కోరుకొండి, చెన్నూరు, కల్లూరు, చంద్రుపట్ల సహకార సంఘాల సభ్యులకు చేప ప ప్రభుత్వం ద్వారా చేప పిల్లలను అందజేశారు. మండలంలోని బత్తులపల్లి, చంద్రుపట్ల, చెన్నూరు, చిన్న కోరుకొండి, కల్లూరు, ఖాన్ ఖాన్ పేట, కొర్లగూడెం, లక్ష్మీపురం,



నారాయణపురం, పేరువంచ, రఘునాథ గూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని చెరువులలో చేపలను ఆయా సంఘాల సభ్యులు వదిలారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ టి రాజేష్, ఫీల్డ్ మెన్లు బెనర్జీ బాబురావు, వెంకటరమణ, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, బాలశౌరి, సభ్యులు పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వ తోడ్పాటు...

- రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల
- మండల కేంద్రంలో చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం అర్బన్ నవంబర్ 19(ప్రభాతవార్త) : ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు బుధవారం రఘునాథపాలెం మండల కేంద్రంలో



ఎంపిడిఓ కార్యాలయం వద్ద కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న బాల సదనం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. సామాన్యులు, శ్రమ జీవులకు మేలు చేస్తూ ఇందిరా గాంధీ పరిపాలన పద్ధతుల్లో అనేక సంస్కరణలు అమలు చేశారని, ఇందిరమ్మ పాలన అంటే పేద ప్రజల పాలన అనే కీర్తి సంపాదించుకున్నారని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికి మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు పుట్టింటి నుంచి అందించే సారే లాగా భావిస్తూ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లోని వారికి ప్రత్యేకంగా గుర్తింపు లభించే విధంగా మహిళలకు ఇష్టమైన డిజైన్ తో కూడిన చీరను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని లక్ష్యంతో నీలం రంగు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ ప్లాంట్ వంటి అనేక రంగాలలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సిరిసిల్లలోని చేనేత కార్మికులు తయారు చేసిన ఇందిరమ్మ చీరలను నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మొదటి విడత గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి



మహిళకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కులగణన సర్వే ప్రకారం వచ్చిన సమాచారంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు పాఠశాల ఏక రూప దుస్తులు కుట్టే బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే లక్షా 27 వేల మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి, కోటి 27 లక్షల రూపాయల ఆదాయం పొందారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 5.8 మెగా వాట్ల సామర్థ్యంతో 2 సోలార్ విద్యుత్ ప్లాంట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మహిళా సంఘాలచే 35 కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకున్నామని అన్నారు. ప్రతి ఒక మహిళకు తప్పని సరిగా చీర అందుతుందని ఎటువంటి కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, షీ రాక్స్ సెంటర్, ట్రీ టీ స్టాల్స్, మహిళా మార్ట్ ఏర్పాటు వంటి అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పుట్టింటి చీర అందినట్లుగా ప్రభుత్వం నుంచి అందే ఇందిరమ్మ చీరను పరిగణించాలని అన్నారు. అనంతరం మంత్రి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. 54 కోట్ల 13 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కార్పొరేటర్లు, డీఆర్డీఓ సన్యాసయ్య, డి.డబ్ల్యు.ఓ. రాంగోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఇ ఇ లు పుష్పలత, మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని

ఖమ్మం కల్చరల్ నవంబర్ 19 ప్రభాతవార్త: విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలని గ్రంథాలయాలలో విస్తృతమైన పరిజ్ఞానం కలిగే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. నిన్న ఖమ్మంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ఆరవ రోజు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సర్వసాలని పుస్తకాలు వార్త పత్రికలు చదివి జ్ఞానం పెంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఖమ్మం నగరం కి చెందిన




పలు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ సిహెచ్ శ్రీనివాస్ ఎస్ లలిత కుమారి అఖిల్ సుమలత విజయ కుమారి నాగలక్ష్మి రవిబాబు భూక్యా బాబు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 19:



మండల కేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాల, పడమ నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ బుధవారం సందర్శించారు. ఇటీవల ప్రభుత్వం 5.0 అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే రాష్ట్ర విద్యాశాఖ బృందం పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, పాఠశాలలోని తరగతి గదులు, కార్యాలయ గదులు, పరిసరాలు, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ మేరకు పాఠశాలలను ఆమె సందర్శించి పాఠశాలలో పనికిరాని, ఉపయోగపడని వస్తువులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్ది, మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ నాగరాజశేఖర్, డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం విద్యాశాఖ కమ్యూనిటీ కోఆర్డినేటర్ సైదులు, మండల నోడల్ ఆఫీసర్ సంజీవరావు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, నేతాజీ, సీతారాములు, మహేష్, నవనీత, సాంబశివరావు, శ్రీనివాసరావు, పద్మ పాల్గొన్నారు.

## ప్రధాన రహదారులు మరమ్మతులు చేయించాలి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



గొంతుల మయంగా ఉన్న ప్రధాన రహదారులు, లింకు రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయించాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగాకాంతారావు ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకొని తక్షణమే రహదారుల మరమత్తులు చేయించాలని ఎంపీడీవో జమలారెడ్డికి వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు కావస్తున్న రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడారం లక్ష్మీనారాయణ రెడ్డి, బండారు లక్ష్మీనారాయణ, పోడియం నరేందర్, బొల్లు సాంబశివరావు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, చల్ల కోటి పూర్ణ, లక్ష్మీ చైతన్య రెడ్డి, శ్రీను, తుపాకుల రవి, సాదిక్ పాషా, ఆంజనేయులు, అశోక్, సురేష్, నాగేశ్వరావు, బొబ్బిలి, గుల్ మహమ్మద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.